# మొండి తనం మోడీ కొంప ముంచుతోందా?

(1వ పేజీ తరువాయి) తలనొప్పులు తగ్గుతాయి. అయితే.. ఏ పార్టీ అయినా బ్యాక్ టు బ్యాక్ రెండుసార్లు అధికారంలో ఉన్నప్పుడు.. ప్రభుత్వ వ్యతిరేకత సహజం. అందునా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు.. ప్రజల్లో కనిపించనట్లుగా ఉండే అసంతృప్తికి.. విపక్షాలు సరైన అంశాల్ని తెర మీదకు తీసుకురావటం ద్వారా ప్రభుత్వం మీద ఒత్తిడిని ఇన్ స్టెంట్ గా పెంచే ముప్పు పొంచి ఉంటుంది. ఈ విషయాలన్నీ మోడీకి తెలియనివి కావు. గుజరాత్ ముఖ్యమంత్రి స్థాయి నుంచి ప్రధానిగా ఆయన ప్రయాణం అందరికి తెలిసిందే. కంపెనీపై పోలీస్ కేసు పెట్టిన యువతి 2001లో గుజరాత్ ముఖ్యమంత్రి కేశుభాయ్ పటేల్ అనారోగ్య కారణాలతో తప్పుకోవటం.. ఆయన స్థానంలో నరేంద్ర మోడీని ముఖ్యమంత్రిని చేశారు. స్వల్ప వ్యవధిలోనే ఆయన సీఎం హోదాలో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లిన ఆయన.. మొత్తంగా మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్ని ఎదుర్కొని పార్టీని విజయ తీరాలకు చేర్చారు. నాలుగుసార్లు నాన్ స్టాప్ గా గుజరాత్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఇక్కడే మరో ఆసక్తికర అంశాన్ని ప్రస్తావించాలి. నాలుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన ప్రధానమంత్రి పదవిని చేపట్టిన నరేంద్ర మోడీ.. తన సొంత రాష్ట్రాన్ని వీడినా.. ఆ రాష్ట్రంలో బీజేపీకి కంచుకోటగా నిలపటంలో సక్సెస్ అయ్యారు. ఇదంతా చూస్తే.. విజయాన్ని సాధించటం.. దాన్ని నిలుపుకోవటం.. కొనసాగించే విషయంలో మోడీ ట్రాక్ రికార్డు తిరుగులేని రీతిలో ఉంటుందని చెప్పాలి. కానీ.. ఆయనలోని కొన్ని లోపాలు.. వ్యక్తిత్వ తీరు కొత్త తలనొప్పులకు కారణమవుతున్నాయని చెప్పాలి. తన వారు ఎవరైనా సరే.. వారిపై వచ్చే విమర్శలు.. ఆరోపణల విషయంలో చర్యలు తీసుకోవటానికి మోడీ ససేమిరా అనేసేలా వ్యవహరిస్తుంటారు. నిజానికి సంఘ్ పరివార్ తీరు కూడా ఇలానే ఉంటుంది. ఏమైనా నాలుగు గోడల మధ్య విషయం ఉండాలే కానీ.. బయటకు వచ్చి రచ్చ అయిన తర్వాత ఆ విషయంలో వెనక్కి తగ్గే తత్త్వం ఉండదంటారు. ఇందు కు నిదర్శనంగా 2021లో ఢిల్లీ శివారులో పంజాబ్ రైతులు చేపట్టిన రైతు ఉద్యమాన్నే తీసుకుంటే.. నెలల తరబడి సాగినా.. వెనక్కి తగ్గకపోవటమే కాదు మొండిగా వ్యవహరించారు. నిజానికి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఎదుర్కొన్న అత్యంత గడ్డు పరిస్థితి ఇదే. కొవిడ్ లో సమస్యలు ఎదుర్కొన్నా.. ఆయన ప్రభుత్వ నిర్ణయాల మీద ప్రజల్లో వ్యతిరేకత రాలేదు. అందుకు భిన్నంగా రైతు ఉద్యమంతో మోడీ ప్రభుత్వ ఇమేజ్ డ్యామేజ్ పరంపర ఒకటి తర్వాత ఒకటి చొప్పున పెరుగుతూ పోతోంది. 2023లో భారత రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు కం బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మీద మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణ మోడీ ప్రభుత్వ ఇమేజ్ ను దెబ్బ తీసింది. ఈ సందర్భంలోనూ మోడీ అంతులేని మౌనాన్ని ప్రదర్శించారు. ప్రతి చిన్న అంశానికి వెంటనే స్పందించే తీరుతో మోడీ దేశ ప్రజల్ని విపరీతంగా ఆకట్టుకున్నారు. అంతకుముందు ప్రధానమంత్రులుగా పని చేసిన వారంతా జాతీయస్థాయి అంశాలపైనే స్పందించారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మొదట్లో మోడీ.. ఒక రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో చోటు చేసుకున్న అంశంపై స్పందించటం.. ఆ అంశాల గురించి వివరాలు సేకరించాలని ఆదేశించటం..ఆరా తీయటం లాంటివి పెద్ద ఎత్తున వినిపించేవి. ఆయన ముందు పదేళ్లు ప్రధానమంత్రిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్ మౌన ప్రధానిగా చూసి.. చూసి విసిగిపోయిన దేశ ప్రజలకు మోడీ స్పందన అత్యద్భుతమన్నట్లుగా ఉండేది. అయితే.. తన ఇమేజ్ ను పెంచే అంశాల మీద వేగంగా స్పందించే ఆయన.. ఏదైనా తీవ్రమైన ఆరోపణ.. సమస్యలపై నిరసన వ్యక్తం చేసే వారి విషయంలోనూ.. న్యాయం కోసం రోడ్డెక్కే వారి విషయంలో ఆయన తీరు భిన్నంగా ఉండేది. ఇది పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తున్న పరిస్థితి. బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఉదంతంలో ఒలింపిక్ విజేతలు సాక్షి మాలిక్.. బజరంగ్ పునియా.. వినేష్ ఫోగట్ లాంటి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన మహిళా క్రీడాకారులు సైతం న్యాయం కోసం.. చర్యల కోసం నెలల తరబడి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పోరాటం చేయాల్సి రావటం..మోడీ ఇమేజ్ ను తీవ్రంగా ప్రభావితం చేసిందని చెప్పాలి. చివరకు తమ వంతుగా దేశానికి సాధించుకు తీసుకొచ్చిన పతకాల్ని మహిళా క్రీడాకారులు గంగా నదిలో పారేసేందుకు హరిద్వార్ కు వెళ్లటం.. వారు పెట్టుకున్న కన్నీరు దేశ ప్రజల్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. బాధితులు స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేసినా ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ముందుకు రాలేదు. చివరకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే కేసు నమోదు చేయటం లాంటి అంశాలు మోడీ సర్కారు తీరుపై విమర్శలు గుప్పించేలా మారాయి. సీఏఏ వ్యతిరేక ఆందోళనలు మోడీ సర్కారును ఇబ్బంది పెట్టినా.. దేశం మొత్తం కదిలే పరిస్థితి లేదు. దీనికి భిన్నంగా ఆపరేషన్ సింధూర్ ఎపిసోడ్ లో ప్రభుత్వానికి రావాల్సినంత ఇమేజ్ రాకపోగా.. కొత్త సందేహాలకు తెర తీసి.. మిశ్రమ చర్చకు తెర తీసింది. నిజానికి ఇదో పెద్ద ఎదురుదెబ్బగా పలువురు విశ్లేషించిన పరిస్థితి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. నీట్ పరీక్ష లీకేజీపై చర్యలు తీసుకోవాలని.. అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలన్న డిమాండ్ చూస్తుండగానే చిలికి చిలికి గాలివానలా మారింది. ఈ ఉదంతంపై పోరు సుదీర్ఘంగా సాగటమే కాదు.. నీట్ పరీక్ష మరోసారి నిర్వహించి.. ఫలితాలు వెల్లడించిన తర్వాత కూడా పూర్వపు పరీక్ష లీకేజీ మీద దేశ రాజధానిలో జరుగుతున్న రగడ.. దానికి యువత పెద్ద ఎత్తున రోడ్ల మీదకు రావటం చూసినప్పుడు.. దీనంతటికి మోడీ కారణమన్న భావన కలుగక మానదు. తన జట్టులోని వారిపై వచ్చే ఆరోపణలు.. విమర్శలకు స్పందించటం.. వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా అడుగులు పడని తీరు.. మోడీ సర్కారుకు ఒక బలహీనతగా మారిందని చెప్పాలి. చివరకు ఆయన తన పదవికి రాజీనామా చేయాలని విపక్ష కాంగ్రెస్ గొంతు సవరించుకునే వరకు వెళ్లింది. సుదీర్ఘ మౌనాన్ని విడిచి.. నీట్ పేపర్ లీక్ మహాపాపం అంటూ ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ వ్యాఖ్యానించటం చూస్తే.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమన్న సామెత గుర్తుకు రాక మానదు. నిజానికి.. ఇదే మాట ముందే చెప్పేసి.. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ఏకరువుపెట్టి ఉంటే.. ఈ రోజున కాక్రోచ్ పార్టీకి కానీ.. విపక్షాలకు కానీ నిరసనలకు అవకాశమే ఉండేది కాదు. తన ప్రభుత్వంపై పోరాటానికి ఎజెండా సిద్ధం చేసుకునే అవకాశం మోడీ తన మొండితనం.. తన వారిపై ఈగ వాలొద్దన్నట్లుగా వ్యవహరించటంతో పాటు.. ఎవరో ఏదో అడిగితే.. నా వాళ్ల మీద చర్యలు ఎందుకు తీసుకోవాలన్న తీరు.. చివరకు ఆయనకే ఎసరు పెట్టేలా మారటం గమనార్హం. అదే పనిగా చేస్తున్న తప్పులను మోడీ గుర్తించి సరి చేసుకుంటారా? లేదంటే.. తాను మినహా మరెవరూ లేరన్న భావన కలిగించే విషయంలో సక్సెస్ అయిన మోడీ.. అందుకు భిన్నంగా కాక్రోచ్ పార్టీ లాంటి సరికొత్త రాజకీయ పార్టీ స్థాపనకు తానే అవకాశం కల్పిస్తారా? అన్నది ప్రశ్న. అందుకు కాలమే సరైన సమాధానం చెబుతుంది.

## తల్లికి వందనం' ద్వారా రూ.340.88 కోట్ల సాయం: కలెక్టర్



రాజమహేంద్రవరం జూలై 23 జి ఎస్ బి వార్త : 'తల్లికి వందనం' పథకం కింద 2026 -- 27 విద్యా సంవత్సరానికి తూర్పుగోదావరి జిల్లాలో రూ. 340.88 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లాలోని 2,62,218 మంది విద్యార్థులకుగానూ 1,89,094 మంది తల్లుల ఖాతాల్లో ఈ నిధులు జమ చేయనున్నారు. ప్రతి విద్యార్థికి రూ. 13,000 చొప్పున ఆర్థిక సాయం నేరుగా అందజేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## 25న తంటికొండ వెంకన్న ఆలయంలో వరుణ హోమం

### ఆలయ కమిటీ చైర్మన్ అచ్చన్నదొర



గోకవరం జూలై 23 జి ఎస్ బి వార్త : 25-07-202 శని, వారం ఉదయం ఏకాదశి 9 గంటలకు ఈ సంవత్సరం వర్షములు తక్కువగా నమోదు కావటముతో వరుణ దేవునికి వరుణ హోమం బద్దిరెడ్డి అచ్చిన్నదొర దేవస్థానం చైర్మన్ ఆధ్వర్యం లో తంటికొండ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానము నందు జరపబడును. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొని తీర్థం మరియు ప్రసాదములు స్వీకరించవలసిందిగా తంటీ కొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చిన దొర కోరుతున్నారని .. తంటికొండ ప్రజానీకం! తెలియజేయడం జరిగింది

# కాకినాడలో పారిశుధ్యంపై క్షేత్రస్థాయి తనిఖీలు తీవ్రతరం

### నిర్లక్ష్య వహిస్తే కఠిన చర్యలని కలెక్టర్, కమిషనర్ హెచ్చరిక



కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : నగరంలో పారిశుధ్యం, మౌలిక వసతుల నిర్వహణను మరింత మెరుగుపరచేందుకు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం క్షేత్రస్థాయి తనిఖీలను ముమ్మరం చేసింది. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ గురువారం ఉదయం 4వ డివిజన్‌లోని వెంకట్‌నగర్ సాయిబాబా గుడి సెంటర్ నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయ వీధి వరకు స్వయంగా పర్యటించి పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ పనులను పరిశీలించారు. శానిటేషన్ విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ కూడా తీవ్రంగా హెచ్చరించారు. బాబా గుడి పరిసరాల్లో పేరుకుపోయిన రోడ్డు వ్యర్థాలను వెంటనే తొలగించి, ఫోటోలతో నివేదిక ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధి దీపాలు వెలగని ప్రాంతాలను గుర్తించి వెంటనే కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ విభాగాన్ని ఆదేశించారు. 'పురమిత్ర' యాప్ లేదా అధికారులకు ఫిర్యాదు చేస్తే 24 గంటల్లో వీధి దీపాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మిలటరీ రోడ్డులో తాగునీటి పైప్‌లైన్ లీకేజీని గుర్తించి, వాటర్‌వర్క్స్ అధికారుల ద్వారా తక్షణమే మరమ్మతులు చేపట్టించారు. ఖాళీ స్థలంలో చెత్త వేసిన స్థల యజమానికి నోటీసు జారీ చేసి, శుభ్రపరిచే ఖర్చును వారి నుంచే వసూలు చేయాలని స్పష్టం చేశారు.హోటల్ యజమానికి జరిమానా: రోడ్డుపై ఆహార వ్యర్థాలు వేసి దుర్వాసనకు కారణమైన ఒక హోటల్ యజమానికి రూ.500 జరిమానా విధించారు. డ్రైన్లలో పూడిక తీత పూర్తి చేయాలని, దోమల వ్యాప్తి చెందకుండా నిరంతరం యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే నగరంలో అక్రమ పోస్టర్లు, ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, అధికారులకు కఠిన మార్గదర్శకాలు జారీ చేశారు: ఉదయం తనిఖీలు తప్పనిసరి: శానిటరీ సెక్రటరీలు ప్రతిరోజూ ఉదయం 6:00 నుండి 9:00 గంటల వరకు క్షేత్రస్థాయిలో ఉండి ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్ల నిర్వహణను స్వయంగా6 పర్యవేక్షించాలి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.నగర పరిశుభ్రతలో ప్రజలు కూడా భాగస్వాములై చెత్తను రోడ్లు, ఖాళీ స్థలాల్లో వేయకుండా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, వాటర్‌వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రికల్ ఏఈ అర్జున్, ఉద్యానవన శాఖ ఏడీ శ్రీనివాసరావు, 4వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి వడిసెలు దాలమ్మ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత కాకినాడే లక్ష్యం..

### ఆగస్టు 16 నుంచి కఠిన అమలు - అవగాహనతో పాటు జరిమానాల అమలుకు సిద్ధం -- కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ




కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఎస్‌యూపీ) వినియోగాన్ని పూర్తిగా అరికట్టి, కాకినాడను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కాకినాడ నగరపాలక సంస్థ కార్యాచరణను వేగవంతం చేసింది. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించిన అనంతరం ఆగస్టు 16 నుంచి నిబంధనలను కఠినంగా అమలు చేసి, అవసరమైతే జరిమానాలు కూడా విధించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు.కోకిల సెంటర్ నుంచి గుడారిగుంట సెంటర్లోని అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన ర్యాలీలో కమిషనర్, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, బ్రాండ్ అంబాసడర్ ఏపీజే విను, అధికారులు, పారిశుధ్య సిబ్బంది, స్వచ్ఛ సర్వేక్షణ బృందాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే ప్రతి పౌరుడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల డ్రైనేజీలు మూసుకుపోయి వర్షాకాలంలో నీటి నిల్వలు, అర్బన్ ఫ్లడింగ్ వంటి సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని తెలిపారు. ప్రజలు ఇంటి వద్దే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని, రోడ్లు, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) మార్గదర్శకాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల ఆశించిన లక్ష్యాలనుచేరుకోలేకపోతున్నామని తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని స్వచ్ఛందంగా తగ్గిస్తేనే పారిశుధ్య నిర్వహణలో గణనీయమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. కాకినాడ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ బ్రాండ్ అంబాసడర్ ఏపీజే విను మాట్లాడుతూ, మున్సిపాలిటీపై విమర్శలు చేయడం కంటే ముందుగా ప్రజలు తమ బాధ్యతను గుర్తించాలని అన్నారు. చెత్త సేకరణ వాహనాలు ఇంటి వద్దకు వచ్చినప్పటికీ సమయానికి చెత్త ఇవ్వకుండా ప్లాస్టిక్ సంచుల్లో కట్టి రోడ్లపై, ఖాళీ స్థలాల్లో, డ్రైనేజీల్లో పడేస్తున్నారని పేర్కొన్నారు. అదే తర్వాత డ్రైనేజీలు మూసుకుపోవడానికి, అర్బన్ ఫ్లడింగ్‌కు కారణమవుతోందని చెప్పారు. పేపర్ కప్పుల్లో కూడా ప్లాస్టిక్ పొర ఉంటుందని, వీలైనంత వరకు సంప్రదాయ పాత్రలు, స్టీల్ గ్లాసులు, అరిటాకులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు ఇవ్వొద్దని వినియోగదారులు ధైర్యంగా చెప్పే హక్కు తమకు ఉందని గుర్తుచేశారు. అవగాహన కార్యక్రమాలతో పాటు జరిమానాల అమలు కూడా అవసరమని, అప్పుడే ప్రజల్లో మార్పు వస్తుందని కమిషనర్‌ను కోరారు. ముగింపులో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ మాట్లాడుతూ, ప్రజలు ముందుగా అవగాహన పెంపొందించుకుని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ముందుగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కఠిన అమలు చర్యలు చేపడతామని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ప్లాస్టిక్ రహిత నగర నిర్మాణంపై సామూహిక ప్రతిజ్ఞ చేసి, ఆగస్టు 16 నుంచి కాకినాడను లి"సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత -- స్వచ్ఛ కాకినాడ"లిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక అమలు కార్యక్రమాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, స్వచ్ఛ సర్వేక్షణ బృంద సభ్యులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో నగర ప్రజలు పాల్గొన్నారు.

## రత్నగిరిపై 'వరుణ యాగానికి' సన్నాహాలు

### ఈఓ నల్లం సూర్యచక్రధరరావు

అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 23 : భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి, దేశ రైతాంగం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో త్వరలో 'వరుణ యాగం' తలపెట్టనున్నట్లు అన్నవరం దేవస్థానం ఈఓ నల్లం సూర్య చక్రధరరావు పేర్కొన్నారు. గురువారం దేవస్థానంలో వైదిక కమిటీ సభ్యులు,ప్రధాన అర్చకులు,పండితులతో ఈఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగ నిర్వహణ, ముహూర్తం, వైదిక క్రతువుల రూపురేఖలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా రైతాంగం సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, మంచి వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని స్వామివారిని ప్రార్థిస్తూ ఈ యాగం చేపడుతున్నట్లు ఈఓ తెలిపారు. వైదిక కమిటీ సభ్యుల పర్యవేక్షణలో, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా మరియు అత్యంత వైభవంగా వరుణ యాగాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. యాగానికి ముహూర్తం, సంబంధించిన తేదీలు, కాలపట్టికను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని ఈఓ పేర్కొన్నారు. ?ఈ సమావేశంలో దేవస్థాన ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం, వైదిక కమిటీ సభ్యులు గంగ బాబు,గొల్లపల్లి, శివరామకృష్ణ,వేదుల సూర్యనారాయణ మూర్తి, చామర్తి కన్నబాబు మరియు పట్టాభిరామమూర్తి పాల్గొన్నారు.



## వెయ్యి మంది మహిళలకు కంబాల ఉచితంగా పట్టు చీరలు పంపిణీ ...



గోకవరం జులై 23: జి ఎస్ బి వార్త : జగ్గంపేట మండలం బలభద్రపురం, వెంగాయమ్మ పురం రెండు గ్రామంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమానికి మహిళాల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆయా గ్రామాల మహిళలు హారతులతో స్వాగతం పలికారు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, అభిమానులు పూలమాలలతో సత్కరించారు. ఆయా గ్రామాలలోని పలు ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు బలభద్రపురంలో 300 మంది మహిళలు, వెంగాయమ్మ పాలెం లో 700 మందికి ఉచితంగా పట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా మహిళలకు ఉచితంగా పట్టుచీరలను అందించేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని, వారిని గౌరవించుకోవడం మన బాధ్యతని అన్నారు. కులమతాలకు అతీతంగా జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం, మూడు నియోజకవర్గాల్లో తమ సేవలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదం, సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. సమాజ సేవే తన లక్ష్యమని అన్నారు. ధర్మాన్ని పాటించేవారి పక్కన ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం ఉమర్ ఆలీషా స్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : స్థానిక ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ ఆవరణలో డాక్టర్ ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్, కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్ షా, వైస్ కరస్పాండెంట్ షేక్‌అఫ్సాన్.కలసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వైద్యులు మాట్లాడుతూ---మంచి ఆరోగ్య అలవాట్లను పాటిస్తే అంధత్వానికి దూరంగా ఉండవచ్చని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాలకు చెందిన 250 మంది బాలబాలికలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి సమస్యలు గుర్తించిన 15 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళు వాడాలని వైద్యులు సూచించారు. కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది నాగేశ్వరరావు, వెంకటరమణ, నాగలక్ష్మి, నవ్యదేవి తదితరులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాజహాన్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం గురుకుల పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగింపు

ముమ్మిడివరం. జులై 23.( జియస్ బి వార్త) ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని (ఠానేలంక )డా. బి. ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలు మొక్కలను గురువారం తొలగించారు. స్కూల్ గ్రౌండ్ ఆవరణలో అప్పా టీమ్ ప్రధాన కార్యదర్శి వడ్డీ సత్యనారాయణ, అప్పా టీమ్ జిల్లా అధ్యక్షులు రేవు సురేష్, పేరెంట్స్ కమిటీ సభ్యులు వీధి చంటి బాబు, బీర అన్నవరం, ఆధ్వర్యంలో టాక్టర్ తో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పి. శకుంతల, వైస్ ప్రిన్సిపాల్ సీతా కుమారి,అప్పా టీమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డీ శ్రీ సత్యనారాయణ, అప్పా టీమ్ జిల్లా అధ్యక్షులు రేవు సురేష్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లా సత్యనారాయణ (సత్తిబాబు ), కమిటీ సభ్యులు వీధి చంటి బాబు, బీర అన్నవరం,కమిటీ మాజీ చైర్మన్ వడ్డీ శ్యామ్ ప్రసాద్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# రొయ్యల చెరువులకు 11 కే వి విద్యుత్ లైన్ నిలిపివేయాలి



ముమ్మిడివరం . జులై 24(జియస్ బి వార్త) కర్రివానిరేవు గ్రామంలో ఎస్సీ, బీసీ మత్స్యకార సామాజిక వర్గాలు నివాస ప్రాంతాలు మీదుగా గతంలో ప్రజా అవసరాలు నిమిత్తం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలపై ఆక్వా రొయ్యలు, చేపల చెరువులకు 11 కెవి హై టెన్షన్ త్రీఫేస్ విద్యుత్ వైర్లు నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్తులు విలేకరులకు తెలిపారు .గ్రామం లో ప్రజా అభిప్రాయానికి వ్యతిరేకంగా విద్యుత్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలు వెంటనే నిలిపివేయాలని గ్రామ ప్రజ లు అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేర కు ఇచ్చాక ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మా గ్రామం మీదుగా గృహ అవసరాలకు ప్రభుత్వం నిర్మించిన సింగిల్ లైన్ పై 11 కెవి త్రీఫేస్ లైన్లు వేస్తే అత్యంత ప్రమాదకరంగా ఉంటుందని గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. గత సంవత్సరం క్రిందట ఇదే పవర్ లైన్ పై గ్రామానికి చెందిన మోర్త బాలరాజు అనే దింపు కార్మికుడు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పవర్ లైన్ వైరు తగిలి కొబ్బరి చెట్టుపైనే మరణించడం జరిగిందన్నారు. మా గ్రామానికి పిడబ్ల్యుడి డ్రైన్ ఆనుకుని ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూములో నిర్మించుకున్న భవనాలకు ఇళ్లకు గృహ అవసరాలకు అవసరమైన విద్యుత్ ఇస్తే సరిపోతుందని,ప్రజావసరాలు పేరు చెప్పి రొయ్యల చెరువులకు విద్యుత్ లైన్లు తీసుకుని వెళ్తామనడం ప్రజల్ని మోసం చేయడమే అవుతుందన్నారు. ఈనెల 24వ తేదీన విద్యుత్ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు పై ఇప్పటివరకు ఎలాంటి సమాధానం చెప్పకపోగా పోలీసులను వెంటబెట్టుకుని దౌర్జన్యంగా విద్యుత్ లైన్ వేయడానికి రావడం ప్రజల హక్కుల్ని కాలరాయడం అవుతుందని ఆరోపించారు. ఈ మేరకు కర్రి వానిరేవు గ్రామంలో విద్యుత్ అధికారులు, ప్రజలకు వ్యతిరేకంగా లైన్ తీసుకు వెళ్ళడానికి పోలీసులు సహకారంతో రావడం తో గ్రామస్తులు విద్యుత్ లైన్ వ్యతిరేకించారు. ఇరు పక్షాలు మధ్య భాగ్యవాదం చోటు చేసుకోవడంతో పోలీసులు వైఖరిని ప్రజలు తప్పు పట్టారు. ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్ రొయ్యల చెరువుల యాజమాన్యానికి కొమ్ముకాస్తూ ఏకపక్షంగా ప్రజలతో వాగ్వాదం చేయడం తో గందరగోళం నెలకొంది. మర్లపాలెం గ్రామం పరిధిలో ఉన్న విద్యుత్ లైన్ మీదగా సరఫరా తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేయడంతో సీఐ వెనక్కి వెళ్లడం జరిగింది.రొయ్యలు చేపల చెరువులకు సంబంధించి అగ్రికల్చర్ పరిధిలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవలసిన విద్యుత్తు లైన్లు పేద ప్రజలు నివాసాల మధ్య నుండి దౌర్జన్యంగా వేయడానికి సిద్ధపడటం ఏమిటని ఉన్నత అధికారులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజా సంక్షేమం, ప్రజా అవసరాలు కాకుండా ఆక్వా రైతుల కోసం విద్యుత్ అధికారులు పోలీసులు కుమ్మక్కై ప్రజల్ని మోసం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం గ్రామం లో గృహ అవసరాలకు వినియోగిస్తున్న సింగిల్ లైన్ కారణంగా ప్రజలు తమ ఇళ్ల వద్ద కొబ్బరి చెట్లు దింపు కార్మికులు ఎక్కడం లేదు. ప్రస్తుతం రొయ్యల చెరువులకు వేయాలనుకున్న హై టెన్షన్ త్రీఫేస్ విద్యుత్ వైర్లు వేస్తే గృహ అవసరాలకు వినియోగించే సర్వీసులకు సమస్యలు వస్తే రిపేరు చేయడానికి కూడా వర్కర్స్ స్తంభాలు ఎక్కడని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటువంటిప్పుడు సరఫరా నిలిపివేయాలని కోరినా తమ చెరువుల్లో రొయ్యల పంటకు నష్టం వస్తుందని తిరిగి ప్రజలపై ఫిర్యాదు చేసే ప్రమాదం ఉందని ప్రజలందరూ ముందు జాగ్రత్త సరిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలియజేస్తున్నామన్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రస్తుతం రొయ్యల చెరువులు కల్చర్ చేస్తున్న మర్లపాలెం గ్రామం పరిధిలోని సమీపంలో ఉన్న 11 కెవి లైన్ నుండి సర్వీస్ తీసుకునే విధంగా పరిశీలించాలని గ్రామస్తులు కోరుచున్నాము. కర్రివానిరేవు గ్రామం జనావాసాల పై నుండి ప్రమాదకరమైన 11 కెవి విద్యుత్ లైన్లు వెంటనే నిలిపేయాలని ప్రజలు సర్వత్ర డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మోర్తా శ్రీరామచంద్రమూర్తి, కాశి జగపతిరావు, ఎం. వి. సూర్జం, మాజీ ఎంపీటీసీ ఓలేటి సత్యవతి, గ్రామస్తులు వాకపల్లి రామకృష్ణ, దాసరి సత్యనారాయణ, మార్త శ్రీ వెంకటరమణ, బూసి సింహాద్రి, కాలాడి ప్రసాద్, దాసరి దేవి, జనపల్లి సత్యనారాయణ, దాసరి మీన, బొంతు చిన్న కృష్ణవేణి, మోర్త రఘునాథరావు, భైరవ స్వామి, ఎం.రాంబాబు, వాకపల్లి లలిత తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు విద్యుత్ లైన్లను నిర్మాణాన్ని వ్యతిరేకించారు.

# ముత్తా వారధి సర్వీస్ రోడ్లను తక్షణమే నిర్మించాలి

## పౌర సంక్షేమ సంఘం డిమాండ్



కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త నగరంలోని కొండయ్యపాలెం - రామారావుపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి (ముత్తా గోపాలకృష్ణ వారధి) కింది భాగంలో ఉన్న సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను గత దశాబ్ద కాలంగా గాలికి వదిలేయడంపై పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వంతెన నిర్మాణం పూర్తయి పైనుంచి వాహనాలు వెళ్తున్నా, కింద నివసించే ప్రజలు అనుభవిస్తున్న నరకయాతనను అధికారులు, ప్రభుత్వం పూర్తిగా విస్మరించడం విచారకరమన్నారు. ఈ తీవ్ర నిర్లక్ష్యానికి క్షేత్రస్థాయి అధికారులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, పురపాలక, ఆర్అండ్‌బీ శాఖల మంత్రులు ఉమ్మడిగా బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.?రూ. రామారావుపేట, కొండయ్యపాలెం ప్రాంతాల నుంచి మున్సిపల్ అధికారులు ఏటా దాదాపు రూ. 3 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారని, అత్యధిక ఆదాయం ఇస్తున్న ప్రాంత ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. రూ. 65 కోట్ల ప్రాజెక్టులో సర్వీస్ రోడ్లకు దిక్కులేదా?: కేంద్ర రైల్వే శాఖ (రూ. 8.80 కోట్లు), ఆర్అండ్‌బీ (రూ. 28.20 కోట్లు), స్మార్ట్ సిటీ నిధులు (రూ. 28 కోట్లు) కలిపి మొత్తం రూ. 65 కోట్లు ఖర్చు చేసిన అధికారులు.. కింద నివసించే ప్రజల కోసం రూ. 3 నుండి 4 కోట్లతో పూర్తయ్యే సర్వీస్ రోడ్లను నేటికీ మట్టి రోడ్లుగానే వదిలేశారని నిలదీశారు. నిత్యం రేగుతున్న దుమ్ము వల్ల స్థానికులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని, చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ బురదమయంగా మారి నడవలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.?అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది: బ్రిడ్జి పిల్లర్ల వల్ల రోడ్లు ఇరుకుగా మారాయని, కనీసం అంబులెన్స్ లేదా ఫైర్ ఇంజన్ వెళ్లేలా సర్వీస్ రోడ్డువెడల్పునుక్రమబద్ధీకరించాలని సూచించారు.?ప్రస్తుతం వస్తున్న స్మార్ట్ సిటీ పెండింగ్ నిధులను ఇతర పనులకు మళ్లించకుండా, తక్షణమే ఈ సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి కేటాయించాలని కోరారు. సీఎం, డిప్యూటీ సీఎంలు తక్షణమే స్పందించి ఉన్నతాధికారులతో సమీక్ష జరపాలని.. ఆర్అండ్‌బీ, పురపాలక శాఖ మంత్రులు యుద్ధప్రాతిపదికన పనులు చేపటేలా ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రమణరాజు హెచ్చరించారు.

# సివిల్ సప్లై పౌరుగు సేవల ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలి



కాకినాడ సిటీ జూలై 24 జి ఎస్ బి వార్త :ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయర్స్ కార్పొరేషన్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గురువారం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సివిల్ సప్లై కార్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా జరిగింది. ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన ఆందోళనలు చేపట్టాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చారని. ఈ పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన ఆందోళనలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. సివిల్ సప్లై కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కంప్యూటర్ డేటా ఆపరేటర్స్, సబర్డినేటర్స్, వాచ్మెన్లు ఏళ్ల సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నారని, వారి సేవలను, సర్వీసులను ప్రభుత్వం గుర్తించి తక్షణమే క్రమబద్ధీకరించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. పెరుగుతున్న అధిక ధరల కనుగుణంగా జీతాలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమానంగా పనిచేస్తున్న వారికి సమాన పనికి సమాన కనీస వేతనాలు మంజూరు చేయాలని, కనీస వేతనాలు 36 వేల రూపాయలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అనుభవం కలిగిన అనేక సంవత్సరాల నుండి పనిచేసిన పనిచేసిన వారందరికీ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై బ్లాక్ రిబ్బన్లతో ధరించి నిరసనలు తెలియజేస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు కార్మికుల సమస్యలపై స్పందించాలని, వారి ఆధ్వర్యంలో వారి ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్లను పర్మినెంట్ చేయాలని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం శివ కిషోర్, ఎ సాయికుమార్, ఎస్ రామకృష్ణ, డి విజయ్ కుమార్, అజయ్, దుర్గాప్రసాద్, కిరణ్మయి, అమ్మాజీ, రాజమ్మ, గాయత్రి, రాజశేఖర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిరు ప్రాణాలకు కొత్త జీవనం ఏదేళ్లుగా బ్లూ రైన్ హాస్పటల్ అద్భుత సేవలు






- ఆశ ,ఆరోగ్యం తో చిన్నారు ల జీవితాలలో ధృతి వెలుగులు.
- బ్లూ రైన్ హాస్పిటల్ ఘనంగా 5వ వార్షికోత్సవ సంబరాలు.
-152కుటుంబ సభ్యులలో ఆనందోత్సాహాలు.

కాకినాడ జులై 23:(జిఎస్ బి వార్త) : ధృతి ఫౌండేషన్ ట్రస్ట్ మరియు బ్లూ రైన్ హాస్పిటల్స్ ప్రయాణం ఐదు సంవత్సరాలు కాలంలో ఎంతోమందిచిన్నారుల జీవితాలను మార్చిందని ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శుభ శేఖర రెడ్డి చెప్పారు .హాస్పిటల్ ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల సంబరాలు గురువారం బ్లూ రైన్ హాస్పిటల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు వైద్యులు డాక్టర్ శుభ శేఖర్ రెడ్డిని అభినందనలతో ముంచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శుభ శేఖర రెడ్డి మాట్లాడుతూ 2021లో బ్లూ రైన్ హాస్పిటల్ కాకినాడ దంటు వారి ఏర్పాటు చేశామని తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు విజయవంతమైన వైద్య సంరక్షణ కల్పించామని వారందరూ క్షేమంగా ఉన్నారని చెప్పారు . ధృతి ఫౌండేషన్ ట్రస్టు సహకారంతో చిన్నారుల కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఆదుకోవడమే కాక వైద్య పరంగా కూడా మనో ధైర్యాన్ని కల్పించారని ఆయన వివరించారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో152 మంది పిల్లలు1.1 కిలోల కంటే తక్కువ బరువుతో పుట్టారని వారందరికీ సకాలంలో వైద్య సంరక్షణఆశను నింపుతూ శిశువుల ప్రాణాలను కాపాడుతూ ఎన్నో రికార్డులు నమోదు చేశామని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి చెప్పారు. 25 వారాల సమయంలో కేవలం 580 గ్రాములు బరువుతో జన్మించిన శిశువును కాపాడడంలో మా వైద్యుల బృందం ఎంతో శ్రమించారని ఆయన గుర్తు చేశారు. జీవితంపై అచంచలమైన పోరాట స్ఫూర్తిని చూపిన చిన్నారినేడు ఆరోగ్యంగా ఎదుగుతూ మా వృత్తికి ఆత్మ సంతృప్తిని కలుగ చేశారని ఆయన ప్రస్తావించారు. మరో శిశువు 24 వారాల కాలంలో 580 గ్రాములు బరువుతో జన్మించారని ఆ శిశువు జన్మించారని, 22 రోజుల పాటు వైద్య బృందం నిరంతర పర్యవేక్షణలో ప్రతి శ్వాస కోసం పోరాడిన చిన్నారి కాలంతో యుద్ధం చేస్తూ ప్రతి గుండె చప్పుడు ఒక విజయం గా నేను కుటుంబ సభ్యులతో పాటు వైద్యులకు అందాన్ని కలుగ చేసిందని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి వివరించారు .మరో శిశువు కేవలం 23 వారాల లో 440 గ్రాము లతో జన్మించడం జరిగిందని సకాలంలో కాపాడేందుకు వైద్యుల బృందం తీసుకున్న శ్రద్ధ అద్భుతం అని, వృత్తిపరంగా చాలెంజిగా స్వీకరించామని డాక్టర్ శుభ శేఖర రెడ్డి చెప్పారు. భ్రుణ(ఆడ శిశువులు )హత్యల నివారణకు ధృతి ఫౌండేషన్ ట్రస్ట్ ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఆడపిల్లలే లేకపోతే సమాజ అభివృద్ధి సాధ్యమాని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి ప్రశ్నించారు .మా బ్లూ రైన్ హాస్పిటల్లో ఉన్న ప్రత్యేకతలు ఆయన వివరిస్తూఅత్యాధునిక NICU & లెవల్--III నవజాత శిశు సంరక్షణ అత్యంత ముందస్తు ప్రసవాలు మరియు హై-రిస్క్ నవజాత శిశువుల నిర్వహణలో నైపుణ్యం కుటుంబ కేంద్రిత, మానవీయ వైద్య సేవలు ఆధునిక సాంకేతికతతో శాస్త్రీయ ఆధారిత చికిత్స ప్రతి చిన్నారి జీవితానికి అండగా ఉండటం . హై రిస్క్ గర్భధారణలు మరియు పెరినాటల్ సమస్యల నిర్వహణలో విశేష అనుభవం. బ్లూ రైన్ హాస్పిటల్స్ NICU ప్రధాన కన్సల్టెంట్ . గర్భస్థ శిశు నిర్ధారణ, ఫీటల్ థెరపీ మరియు నవజాత శిశు పునరుజ్జీవనంలో నైపుణ్యం. పెరినాటల్ వైద్య బృందాల సమన్వయంలో నాయకత్వం. యువ వైద్యులకు మార్గదర్శకత్వం. దృతి ఫౌండేషన్ ఏర్పాటు చిన్న ప్రాణాలను కాపాడాలనే సంకల్పంతో ప్రారంభించామనీ అన్నారు. 2022 ప్రారంభించామని, అందుకోసం NICU సేవల అందుబాటులోకి తీసుకురావడం 2023 జరిగిందని అన్నారు. మరిన్ని చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపుతూ2024అత్యంత చిన్న ప్రీటెర్మ్ శిశువుల సంరక్షణలో కొత్త మైలురాయి గా ప్రస్తావించారు. 2025 లో చేరుకోవడమే కాక ప్రజల విశ్వాసం మరియు సేవలకు గుర్తింపు ఈ సంవత్సరంలో పొందటం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. బ్లూ రైన్ హాస్పిటల్స్ అంటే “తల్లి గర్భం వెలుపల తల్లి వంటి సంరక్షణ” అర్థమని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి చెప్పారు త్వరలో (98887 73444) నూకాలమ్మ గుడి సమీపంలో ఉన్న YSR స్కేటింగ్ రింక్ ఎదురుగా, ఇండియన్ గ్యాస్ పక్కన విశాలమైన ప్రాంగణంలో బ్లూ రైన్ హాస్పటల్ ప్రారంభిస్తున్నామని ఆయన ప్రకటించారు.

# రాజకీయ దురంధరుడు ముద్రగడ



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : రాష్ట్రస్థాయిలో నీతి నిజాయితీగా, ముక్కుసూటితనంతో రాజకీయ దురంధరుడు గా మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పేరుగాంచారని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ముద్రగడ పద్మనాభంకు ఘనంగా నివాళి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1953 జనవరి 22న కిర్లంపూడి లో జన్మించిన ముద్రగడ 1978లో జనతా పార్టీ టిక్కెట్ పై ఎమ్మెల్యేగా విజయం సాధించి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారని అన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా సేవలు అందించారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో మరియు కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించారని నాయుడు తెలిపారు. ముద్రగడ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా, సిహెచ్ సుబ్బారావు, అడబాల సత్యనారాయణ, పి ధర్మచంద్ర రాజు ,సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన వారాహి నవరాత్రి హోమాలు



కాకినాడ జూలై 23 (జిఎస్ బి వార్త ) :వారాహి నవరాత్రుల సందర్భంగా వేద విజ్ఞాన ప్రతిష్టానం ఆధ్వర్యంలో స్థానిక రామారావు పేట ఆంధ్ర బ్యాంక్ పక్కన ఉన్న ప్రతిష్టాన కార్యాలయ ప్రాగణంలో గురువారం వారాహి హోమాలు ఘనంగా తొలిత ప్రముఖ జ్యోతిష పండితులు డాక్టర్ పుసులూరి ఫణి శర్మ మాతృమూర్తి దీక్ష దారిణి బాలా త్రిపుర సుందరి (రాజమండ్రి) జ్యోతి ప్రజ్వలన చేయగా వారాహి నవరాత్రి హోమాలను దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో హోమాలు జరిగాయి ఈ సందర్భంగా డాక్టర్ పుసులూరి ఫణి శర్మ మాట్లాడుతూ వారాహి అమ్మవారి పూజలు నిరంతరం చేసుకోవడం ద్వారా ఎన్నో శుభాలను పొందగలమని అదే విధంగా వారాహి గుప్త నవరాత్రులను భక్తితో నిర్వహించడం ద్వారా కుటుంబము మరియు సమాజము సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. ప్రతిష్టానం ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా విశేష హోమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నామని చెప్పారు. ఈ సంవత్సరం గురువుల దయతో అద్భుతంగా జరిగాయని అన్నారు కాకినాడ మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు విశేషంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని వారందరికీ అమ్మవారి అనుగ్రహం తప్పకుండా ఉంటుందని డాక్టర్ ఫణి శర్మ చెప్పారు. ప్రతిష్టానం వ్యవస్థాపకులు ప్రముఖ జ్యోతిష పండితులు స్వర్గీయ శ్రీ విద్యా పాదుక చెరుకుపల్లి లక్ష్మీనరసింహ శర్మ ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంగా లాభాపేక్ష లేకుండా హోమాది విశేష పూజా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ భూమిపైన జన్మించడమే కాక ఇటువంటి ఉత్తమమైన పూజ హోమ కార్యక్రమాల నిర్వహణకు అర్హులుగా ఉన్న తమకు గురువుల ఆశీస్సులతో సమాజం పట్ల ఉన్న కర్తవ్యంతో నిర్వహిస్తున్నామని చెప్పారు గురు పౌర్ణమి సందర్భంగా ఈనెల 29న సాయంత్రం వేద పాఠశాల ప్రాంగణంలో వేద విజ్ఞాన ప్రతిష్టాన అధ్యక్షులు పురోహిత చక్రవర్తి బ్రహ్మశ్రీ రాయప్రోలు ప్రసాద్ శర్మను సన్మానించుకునే కార్యక్రమం జరుగుతుందని ఫణి శర్మ చెప్పారు దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ వారాహి నవరాత్రులు హోమాలలో పాల్గొనే భక్తులందరికీ విశేష అనుగ్రహం తప్పక లభిస్తుంది అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పరశురామ్, సత్తిబాబు,రాజేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# దళిత సీఐపై వివాదాస్పద వ్యాఖ్యల అంశంలో వైసీపీ నేత జక్కంపూడి రాజాకు నోటీసులు..!



రాజమహేంద్రవరం జీఎస్బీ వార్త జి ఎస్ బి వార్త :సీఐ శేషయ్యపై జక్కంపూడి రాజా అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు. జక్కంపూడి వ్యాఖ్యలపై ఎస్సీ కమిషన్ ఆదేశాలతో కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేసిన పోలీసులు. BNS 351(2), ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద జక్కంపూడి రాజాపై కేసు నమోదు. ఈ నెల 28న విచారణకు హాజరుకావాలని జక్కంపూడి రాజాకు రాజమహేంద్రవరంలో నోటీసులు అందజేసిన కర్నూలు పోలీసులు. దళిత సీఐపై వివాదాస్పద వ్యాఖ్యల అంశంలో జక్కంపూడి రాజాపై నమోదైన కేసు రాజకీయంగా చర్చనీయాంశమయింది.

## పూలే, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఘనంగా బీసీవై పార్టీ 4వ ఆవిర్భావ దినోత్సవం



కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి : మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ల ఆశయాలను సాధించి, బడుగు బలహీన వర్గాలు చట్టసభల్లో అత్యధిక స్థానాలు పొందేలా ముందడుగు వేయాలని భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) కాకినాడ జిల్లా కన్వీనర్ రాయుడు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బీసీవై పార్టీ 4వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న పూలే విగ్రహం ఎదుట బీసీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు దాటినా బీసీలు ఇప్పటికీ అన్ని రంగాల్లో వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?బడుగు, బలహీన వర్గాల సాధికారతే లక్ష్యంగా బోడే రామచంద్ర యాదవ్ ఎన్నో ఆశలతో ఈ పార్టీని స్థాపించారని తెలిపారు.?బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, రాజధాని అమరావతిలో బీసీల కోసం 1,000 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.?దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టి, బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు బీసీవై పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బీసీవై పార్టీని రాష్ట్రంలో ఒక బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు శీరం శ్రీనివాస్, గొంప శివ, అనుపోజు సత్యనారాయణ, రాయుడు సుధాకర్, జి. దేవి, డి. దుర్గా, బి. రాజేశ్వరి, ఎం. చక్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వంతో ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల భరోసా

### మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి



కాకినాడ రూరల్ జూలై 23 జి ఎస్ బి వార్త : ఉపాధి హామీ పనులకు వెళ్తుండగా టిప్పర్ వాహనం ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందిన చీడిగ గ్రామానికి చెందిన కాదా చిట్టెమ్మ, మట్టపర్తి అరుణ కుమారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తరపున ఆర్థిక సాయం అందింది. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున, మొత్తం రూ.10 లక్షల ఆర్థిక సాయం చెక్కులను కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు బాధిత కుటుంబాలకు నేరుగా అందజేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మృతులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కావడంతో, ఆ వివరాలను వెంటనే పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.?టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని వారు కొనియాడారు. కేవలం రూ.100తో తీసుకున్న టీడీపీ ప్రాథమిక సభ్యత్వం ద్వారానే ప్రమాదంలో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు ఈ విధంగా రూ.5 లక్షల చొప్పున ఆర్థిక భరోసా లభించిందని, ఇది పార్టీకి ఉన్న కార్యకర్తల సంక్షేమ నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పలువురు టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జివో 396ను రద్దు చేయాలి

### కాకినాడ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరుల నిరసన



కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : స్థానిక జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు (డాక్యుమెంట్ రైటర్లు) గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో నంబర్ 396ను తక్షణమే రద్దు చేయాలని, రైతు సేవా కేంద్రాల (RSK) ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు అందించే ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు చోడపునీడి గోవిందరావు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. అనేక ఏళ్లుగా ఈ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్న లేఖరుల పొట్టకొట్టే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తక్షణమే జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు. లేఖరులు రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి నిరసన తెలపడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పందించిన జిల్లా రిజిస్ట్రార్ కే. ప్రసాద్, రిజిస్ట్రార్ వీరభద్రరావు కార్యాలయం వెలుపలికి వచ్చి, సేవల కోసం వచ్చే సాధారణ ప్రజలకు ఇబ్బంది కలిగించడం భావ్యం కాదని లేఖరులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అధికారులు, లేఖరుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.?అనంతరం, పరిస్థితిని అర్థం చేసుకున్న లేఖరులు కార్యాలయం వద్ద నిరసనను విరమించి, పక్కనే ఉన్న తమ సంఘ కార్యాలయ ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గీసాల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు జాడా అప్పలరాజు యాదవ్ తో పాటు పలువురు దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాని రాజీనామా చేయాలి




కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఛలో లోక భవన్ పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా కేంద్రం కేంద్ర కార్యాలయం అయినటువంటి మెయిన్ రోడ్డు పోస్ట్ ఆఫీస్ వద్ద విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ కాకినాడ కార్యదర్శి పి సత్యం అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థి జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. బుల్లి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీలో నీటి పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తా ఉంటే కేంద్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోని పరిస్థితుల్లో ఉందని, ఇది దుర్మార్గం అని తక్షణమే కేంద్ర ప్రభుత్వం బాధ్యులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి మాట్లాడుతూ జంతర్ మంతర్ వద్ద జరిగిన లాఠీచార్జి మనుషులా కాకుండా పశువుల్లో దాడి చేశారని పోలీసులు అడ్డుపెట్టుకొని ఉద్యమాన్ని ఆపాలని చూస్తుందని కేంద్ర ప్రభుత్వం దీన్ని విద్యార్థులు యువకులు స్పందించి బంద్ కి సహకరించాలని, కేంద్ర ప్రభుత్వం దేశ రాజధానిలో విద్యార్థులను,యువకులను లాఠీచార్జి చేసి సంబరపడుతుందని ఈ బంద్ తో కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరవకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపుతామని అన్నారు. విద్యార్థులను,యువకులను అందరినీ కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం. గంగాసురిబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావాలని దేశ రాజధాని పార్లమెంట్ వద్ద నిర్వహించిన ర్యాలీ లో పోలీసుల తోటి విద్యార్థులు, యువకుల మీద లాఠీచార్జి చేయడం దుర్మార్గమని విమర్శించారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం పోరాడితే లాఠీచార్జ్ చేయడం కేంద్ర ప్రభుత్వం హేయమైన చర్య అని అన్నారు. విద్యా రంగంలో సమూల మార్పులు కోసం, పేపర్లు లీకేజీలు అరికట్టాలని, ఎన్ టి ఏ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రేపు దేశవ్యాప్తంగా జరుగుతున్న బంద్ కు విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర అధ్యక్షులు గమినివేలు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమృత, నగర నాయకులు ఆదర్శ కార్తిక్, కరుణ్ కుమార్, మణికంఠ, పుష్ప, శ్యాము, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి




గోకవరంజూలై 23 జి ఎస్ బి వార్త : తల్లికి వందనం సంబంధించి డబ్బులు పడుతున్నాయి కావున. సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గోకవరం ాx పవన్ కుమార్ సూచించారు. అపరిచితుల కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీలను ఎవరికీ చెప్పవద్దని హెచ్చరించారు. ఓటీపీ పంచుకుంటే ఖాతాలోని సొమ్ము క్షణాల్లో మోసగాళ్ల పాలవుతుందని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే బాధితులు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.

## మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు అరెస్ట్‌పై వైఎస్సార్సీపీ ఆగ్రహం

### కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్న ప్రభుత్వం:
### వైకాపా రాష్ట్ర కార్యదర్శి గుల్లా ఏడుకొండలు



గోకవరం జూలై 23. జి ఎస్ బి వార్త : మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నేత సిదిరి అప్పలరాజు అరెస్టు అప్రజాస్వామిక చర్య అని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుల్లా ఏడుకొండలు తీవ్రంగా విమర్శించారు. రోడ్డు ప్రమాద ఘటనను రాజకీయ కోణంలో చూపిస్తూ మాజీ మంత్రి అప్పలరాజును అరెస్టు చేయడం దుర్మార్గమని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయనమీడియాతో రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలనే లక్ష్యంగా చేసుకుని కక్షసాధింపు చర్యలు కొనసాగిస్తున్నారనిఆరోపించార. రాష్ట్రంలో చట్టబద్ధ పాలనకు బదులుగా "రెడ్ బుక్ రాజ్యాంగం" అమలవుతోందని ఆయన వ్యాఖ్యానించారు. సంబంధితఘటనపైచట్టపరమైన విచారణ జరపాల్సిన సమయంలో తండ్రి, కొడుకులను అరెస్టు చేసి వేధించడం అన్యాయమని పేర్కొన్నారు. సామాన్య బీసీ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన సిదిరి అప్పలరాజు వైద్య విద్య పూర్తి చేసి ప్రజలకు సేవలందించిన వైద్యుడని, అలాంటి వ్యక్తిపై రాజకీయ కక్షతో చర్యలు తీసుకోవడం బాధాకరమని ఏడుకొండలు అన్నారు. రాష్ట్రంలో బీసీలు, దళితులపై జరుగుతున్న ఘటనల పట్ల యువత, ప్రజల్లో ఆందోళన నెలకొందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను చట్టపరంగాను, రాజకీయంగానుఎదుర్కొంటామని స్పష్టం చేశారు. అప్పలరాజు అరెస్టు నేపథ్యంలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విమర్శలు మరింత వేడెక్కే అవకాశం కనిపిస్తోంది. ఈ వ్యవహారంలో ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలు, విచారణ పురోగతిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## ఎన్నికల హామీలను నెరవేర్చిన ఏకైక నేత చంద్రబాబు

సామర్లకోట, జూలై 23, జి ఎస్ బి వార్త : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక నేత ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ తెదేపా అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగ అభివృద్ధి కోసం తల్లికి వందనం పథకాన్ని అందించడం జరిగిందన్నారు. సామర్లకోట లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు తల్లికి వందనం పథకంలో రూ. 39వేలు లబ్ధి పొందినట్లు శ్రీకాంత్ తెలిపారు. స్థానిక 27వ వార్డుకి చెందిన గొప్ప సన్యాసిరావు, దేవి దంపతులకు ముగ్గురు పిల్లలు కాగా నేడు తల్లికి వందనం పథకంలో ముగ్గురికి రూ. 39వేలు అందినట్టు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### CMRF చెక్స్ పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను మరింత మెరుగుపర్చడంతో పాటూ ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన సుమారు 2.5 లక్షల రూపాయలు చెక్కులను గురువారం శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు కొండబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. CMRF చెక్స్ అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తమకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించిన సీఎం చంద్రబాబు గారికి, ఎమ్మెల్యే కొండబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మల్లాడి గంగాధర్, బూడి ప్రకాష్, అంగాడి దుర్గారావు, తెప్పల రామలింగేశ్వరరావు, సయ్యద్ అలీ, రిక్క సంజీవ్, తాడిచర్ల వెంకటేశ్వరరావ, తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో వరుణజపం...



సామర్లకోట, జూలై 23, జి ఎస్ బి వార్త : సకాలములో వర్షములు పడనందున వర్షాల కోసం సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో గురువారం దేవస్థానము అర్చకులు, వేద పండితులచే "వరుణ జపము", "సహస్ర ఘట్టాభిషేకము", "ఋష్యశృంగ పూజ", "రుద్రహోమము" పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిబళ్ళ నీలకంఠం, ఆలయ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ లు ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. అనంతరం నిరాజన మంత్ర పుష్పములు, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం నుండి మధ్యాహ్నం ఆలయంలో జరిగిన ఈ ప్రత్యేక పూజల్లో పెద్ద భక్తులు, ధర్మకర్తల మండలి సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాద్ రావు, తాతపూడి సత్య అరుణ్ వంశీ, అలోక్ చంద్ర జైన్ తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట యువకుడికి బీజేపీ లో కీలక పదవి



సామర్లకోట, జూలై 23, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామర్లకోటకు చెందిన జట్ల దుర్గా చైతన్య సాయి ఎంపికయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి, యువమోర్చా కార్య క్రమాలకు చురుగ్గా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంభాలకు వైసీపీ ఇంచార్జి దొరబాబు పరామర్శ

పెద్దాపురం, జూలై 23, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండలం మర్లవ గ్రామానికి చెందిన లావేటి గంగారత్నం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని పెద్దాపురం నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గుడివాడ గ్రామానికి చెందిన కనపర్తి నాని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇంకా సామర్లకోట మండలం పవర గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాజేంద్ర ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను దొరబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు వారి మృతి తీరని లోటని చెబుతూ కుటభాలు మనోధైర్యంతో ఉండాలని ఓదార్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## వారాల వ్యవధిలో ఒకే కుటుంబం నుండీ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న హీరోలు!




సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో.. ఒకరు ఇండస్ట్రీలోకి వచ్చి చలామణి అవుతున్నారు అంటే.. ఇక ఆ కుటుంబం నుండి ఎంతోమంది ఇండస్ట్రీలోకి అడుగుపెడతారన్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే మెగా ఫ్యామిలీలో ఎంతోమంది హీరోలు ఇండస్ట్రీలో చలామణి అవుతుంటే.. మరొకవైపు నందమూరి, ఘట్టమనేని, అక్కినేని, మంచు, అల్లు ఇలా ఎన్నో పెద్ద పెద్ద కుటుంబాలకు సంబంధించిన వారు కూడా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. ఇలా ఒకే కుటుంబం నుంచి చాలామంది హీరోలు ఇండస్ట్రీలోకి అడుగుపెడితే. ఒకేసారి వారి సినిమాలు విడుదలకు సిద్ధమవుతూ ఉంటే మాత్రం.. అభిమానులలో కాస్త గందరగోళం ఏర్పడుతుంది. ముందు ఎవరి సినిమా చూడాలి ? ఎవరి సినిమాను ఆదరించాలి? అనే అనుమానాలు వ్యక్తమౌతూ ఉంటాయి. వారాల వ్యవధిలో సినిమాలు విడుదలకు సిద్ధం.. వాస్తవానికి కంటెంట్ బాగుంటే సినిమా ఎలాగో సక్సెస్ అవుతుంది అది మరొక మాట. కాకపోతే ఒకే కుటుంబం నుండి ఇద్దరు హీరోలు కేవలం వారాల వ్యవధిలోనే తమ సినిమాలను విడుదలకు సిద్ధం చేస్తే మాత్రం అభిమానులను కాస్త గందరగోళానికి గురిచేసినట్లే అవుతుంది. ఇకపోతే ఇప్పుడు ఏకంగా రెండు కుటుంబాలకు చెందిన హీరోలు కేవలం వారాల వ్యవధిలోనే తమ సినిమాలను విడుదలకు సిద్ధం చేస్తున్నారు. మరి వారు ఎవరో ఇప్పుడు చూద్దాం. ముందు పెదనాన్న తర్వాతే అబ్బాయ్.. వారిలో ముందుగా చెప్పుకోవాల్సింది రవితేజ. ఆయన సోదరుడు రఘు కొడుకు మాధవ్ భూపతి రాజు. రవితేజ చాలా రోజుల తర్వాత సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. కానీ ఆ సక్సెస్ లభించలేదు. చివరిగా మాస్ జాతర, భర్త మహాశయులకు విజ్ఞప్తి వంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కానీ ఏవి కూడా ఆయనకు విజయాన్ని అందించలేదు. ఇక ఇప్పుడు రూట్ మార్చి దైవాత్మికంతో కూడిన ఇరుముడి అనే సినిమా చేస్తున్నారు. ఆగస్టు 21న ఈ సినిమా విడుదల కాబోతోంది. ఇక మరొకవైపు ఈయన సోదరుడు రఘు కుమారుడు మాధవ్ భూపతి రాజు ఇండస్ట్రీకి పరిచయం అవుతూ రాబోతున్న చిత్రం మారెమ్మ. తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ సినిమా ద్వారా మాధవ్ ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. అయితే మాధవ్ తన సినిమాను సెప్టెంబర్ 10వ తేదీన విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇక దీన్ని బట్టి చూస్తే కేవలం 20 రోజుల వ్యవధిలో ఒకే కుటుంబం నుండి ఇద్దరు హీరోల సినిమాలు విడుదలకు సిద్ధమవుతూ ఉండడం గమనార్హం. డేట్స్ అడ్జస్ట్ చేసుకుంటున్న దేవరకొండ బ్రదర్స్.. ఇకపోతే మరొకవైపు దేవరకొండ ఫ్యామిలీ నుండి ఇద్దరు సోదరులు కూడా తమ సినిమాలను విడుదలకు సిద్ధం చేస్తున్నారు. అయితే వీరు కొంచెం స్మార్ట్ గా ఆలోచిస్తున్నారేమో అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కాంబినేషన్లో రాహుల్ సాంకృత్యాన్ తెరకెక్కిస్తున్న చిత్రం రణబాలి. అయితే ఈ సినిమాను సెప్టెంబర్ 11వ తేదీన విడుదల చేయాలని మేకర్స్ ముందుగానే ప్రకటించారు. మరొకవైపు ఆదిత్య హాసన్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ సోదరుడు ప్రముఖ హీరో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న చిత్రం ఎపిక్. ఈ సినిమాని ఇప్పటికే విడుదల కావాల్సి ఉండగా చిత్ర బృందం పలుమార్లు వాయిదా వేసింది. ఎలాగైనా సరే తన సినిమాను విడుదల చేయాలని సిద్ధమవుతున్న సమయంలో.. అటు సెప్టెంబర్ లో విజయ్ దేవరకొండ సినిమా విడుదల అవుతుండగా ఇటు ఆనంద్ దేవరకొండ తన సినిమాను విడుదలకు సిద్ధం చేస్తే ఇబ్బంది అవుతుందనే కారణంగా.. పైగా రణబాలి సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం జరగడం కారణంగానే.. ఆ సినిమాని వాయిదా వేస్తూ ఇప్పుడు ఆ సినిమా డేట్ ని ఎపిక్ తో భర్తీ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే సోదరులు ఇద్దరు ఒకరికొకరు అండర్స్టాండింగ్ మీద తమ సినిమాలను రిలీజ్ చేయబోతున్నారని చెప్పాలి. ఒకవేళ సెప్టెంబర్ 11న ఎపిక్ సినిమా వస్తే. ఆ తర్వాత కొన్ని వారాల గ్యాప్ లో రణబాలి కూడా రిలీజ్ అవుతుందనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. మరి ఏ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి

## తండ్రి చనిపోయాక మనవడికి తాత ఫుల్ క్లారిటీ.. అదే ప్లాన్ తో జయకృష్ణ




ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి హీరోగా రావడం అంటే సాధారణ విషయం కాదు. ఆ ఇంటి నుంచి వచ్చే ప్రతి ఒక్కరిపై ప్రేక్షకులకు ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. ఇలాంటి సమయంలో తన జీవితంలో కీలక మలుపు ఎలా తిరిగిందో జయకృష్ణ తాజాగా వెల్లడించారు. తన తండ్రి రమేష్ బాబు మరణం తర్వాత తాత కృష్ణ తనకు చెప్పిన మాటలే ఇప్పుడు తన సినీ జర్నీకి బలంగా నిలిచాయని ఆయన తెలిపారు. తన తొలి చిత్రం శ్రీనివాస మంగాపురం ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన జయకృష్ణ, కుటుంబంలో జరిగిన ఆ ఎమోషనల్ మూమెంట్ ను గుర్తు చేసుకున్నారు. “మా నాన్న గారు మరణించిన తర్వాత 15 రోజుల పాటు అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాక తాతయ్య నన్ను పిలిచారు. కూర్చుని దాదాపు అరగంట పాటు నాతో మాట్లాడారు. ఇప్పటి వరకు జీవితం ఒకలా సాగింది.. ఇకపై ఏం చేయాలనే విషయంపై స్పష్టంగా చెప్పారు” అని వెల్లడించారు. “ఘట్టమనేని కుటుంబం నుంచి హీరోగా రావడం చిన్న విషయం కాదని, అందుకు తగిన విధంగా సిద్ధం కావాలని చెప్పారు. కేవలం ప్రయత్నం చేస్తున్నాననే ఫీలింగ్ తో కాకుండా, పూర్తి స్థాయిలో రెడీ కావాలని సూచించారు. నీలో హీరోకు కావాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయని, మంచి ఫ్యూచర్ ఉంటుందని నాపై నమ్మకం కలిగించారు. అమెరికా వెళ్లి యాక్టింగ్ లో ట్రైనింగ్ తీసుకోవాలని సలహా ఇచ్చారు” అని జయకృష్ణ పేర్కొన్నారు. కృష్ణ చేసిన కామెంట్స్ ను సీరియస్ గా తీసుకున్న జయకృష్ణ, అనంతరం అమెరికాలోని లాస్ ఏంజెల్స్ కు వెళ్లి యాక్టింగ్, డ్యాన్స్, ఫైట్స్ లో స్పెషల్ ట్రైనింగ్ పొందారు. అయితే ఆయన జీవితంలో ఒక బాధ మాత్రం ఎప్పటికీ మిగిలిపోయిందని చెబుతున్నారు. అమెరికాలో చదువుకుంటున్న సమయంలోనే 2022 నవంబర్ లో కృష్ణ కన్నుమూశారు. వీసా సమస్యల కారణంగా తాతయ్య చివరి చూపు కూడా చూడలేకపోయానని గతంలో పలుమార్లు భావోద్వేగానికి గురయ్యారు ఘట్టమనేని కుటుంబానికి తెలుగు సినీ హిస్టరీలో ప్రత్యేక స్థానం ఉందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. సూపర్ స్టార్ కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమకు కౌబాయ్ సినిమాలు, ఈస్ట్ మన్ కలర్, 70 ఎంఎం వంటి ఎన్నో కొత్త టెక్నాలజీలను పరిచయం చేశారు. ఆ వారసత్వాన్ని ఇప్పుడు మూడో జనరేషన్ మెంబర్ గా జయకృష్ణ ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దివంగత నటుడు, నిర్మాత రమేష్ బాబు కుమారుడైన జయకృష్ణ, తన తొలి చిత్రం శ్రీనివాస మంగాపురంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ చిత్రం 2026 జూలై 30వ తేదీన విడుదల కానుంది. ఇక జయకృష్ణ మాటల్లో చెప్పాలంటే, తండ్రి మరణం తర్వాత తాత కృష్ణ ఇచ్చిన ధైర్యం, చూపించిన దారి తన లైఫ్ ను మార్చేశాయని చెప్పాలి. ఇప్పుడు అదే ప్లాన్ తో.. అదే నమ్మకంతో హీరోగా తన జర్నీ ప్రారంభిస్తున్నారు. ఘట్టమనేని వారసత్వానికి తగ్గట్టుగా ఆయన ఎలాంటి గుర్తింపు సంపాదించుకుంటారన్నది వేచి చూడాల్సి ఉంది.

## ‘చెన్నై లవ్ స్టోరీ’ ప్రీరిలీజ్: మెగాస్టార్ ముందే నాటి రచ్చను గుర్తు చేసుకుని కిరణ్ అబ్బవరం




యువ ప్రతిభావంతుడు కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ మూవీ -చెన్నై లవ్ స్టోరి-. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన ప్రీరిలీజ్ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేదికపై కిరణ్ ఎమోషనల్ స్పీచ్ ఆద్యంతం హృదయాలను గెలుచుకుంది. ఒకప్పుడు రాయచోటి, రాజంపేట వంటి సొంత ఊళ్లలో ఉంటూ టీవీలలో మెగాస్టార్, పవర్ స్టార్ సినిమాల ఈవెంట్లను చూసేవాడినని గుర్తుచేసుకున్న కిరణ్.. ఈరోజు తను హీరోగా నటించిన సినిమా వేడుకకు స్వయంగా చిరంజీవి గారే అతిథిగా రావడం తన జీవితంలో మర్చిపోలేని సందర్భమని.. అదొక బ్లెస్సింగ్ ఫీలింగ్ అని సంతోషం వ్యక్తం చేశారు. మెగాస్టార్‌పై తనకున్న ప్రేమాభిమానాలను వ్యక్తపరుస్తూ.. --చిరంజీవి అనేది కేవలం ఒక పేరు కాదు..అదొక ఎమోషన్-- అని వ్యాఖ్యానించారు. మెగాస్టార్‌కి తమ కుటుంబంలో ఉన్న ఆదరణను గుర్తుచేస్తూ.. తమ అన్నయ్య చిరంజీవి కి అభిమాని అయితే, తాను పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి పెద్ద అభిమానినని తెలిపారు. గతంలో థియేటర్ల వద్ద కట్టిన బ్యానర్లు..చేసిన రచ్చను గుర్తుచేసుకుంటూ.. ఇంద్రా, శంకర్ దాబా ఎంబీబీఎస్, ఠాగూర్, అన్నయ్య వంటి చిత్రాలలోని స్వాగ్, డ్యాన్సులు, ఆయనిచ్చిన ఎంటర్‌టైన్‌మెంట్ ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. ఎవరెస్ట్ శిఖరంపై కూర్చుని తమలాంటి కుర్రాళ్లను --అలసిపోకుండా పరుగులు తీసి విజయం సాధించండి-- అని చిరంజీవి గారు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉన్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సినిమా ప్రొడక్షన్ - టెక్నికల్ టీమ్‌కి కిరణ్ అబ్బవరం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిర్మాతలు ఎస్ కేఎన్, సాయి రాజేష్, ధీరజ్‌ల సినిమా పట్ల ఉన్న ప్యాషన్ తమ అందరినీ ముందుండి నడిపించిందని చెప్పారు. అలాగే మణిశర్మ సంగీతం, హీరోయిన్ గౌరి ప్రియ నటనను అభినందించారు. ఈ చిత్ర దర్శకుడు రవి నంబూరి పుట్టినరోజునాడే చిరంజీవి గారు ఈవెంట్‌కు రావడం ఎంతో ప్రత్యేకమైనదని.. రవి నంబూరి అందించిన అద్భుతమైన రైటింగ్‌కు థియేటర్లలో ప్రేక్షకులందరూ తీవ్ర భావోద్వేగానికి గురవుతారని నమ్మకం వ్యక్తం చేశారు. ఘాశ్రీంశీ =ఖుం - తండ్రి చనిపోయాక మనవడికి తాత ఫుల్ క్లారిటీ.. అదే ప్లాన్ తో జయకృష్ణ.. ఈ చిత్రంలో తాను పోషించిన స్టీవెన్ శంకర్ పాత్ర తన కెరీర్‌లోనే ఎంతో ప్రత్యేకమైనదని కిరణ్ అబ్బవరం తెలిపారు. క, కె వంటి ప్రాజెక్ట్‌ల తర్వాత చేస్తున్న ఈ సినిమాలో ఎంతో అమాయకంగా...తుంటరితనంతో సాగే ఈ పాత్ర తన మనసుకు బాగా దగ్గరైందని పేర్కొన్నారు. నివి పాత్ర లేకపోతే స్టీవెన్ శంకర్ లేడు! అని చెబుతూ క్యారెక్టర్ల మధ్య ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఈ రోల్ ప్రేక్షకులందరినీ కచ్చితంగా అలరిస్తుందని.. స్టీవెన్ శంకర్ ఒకసారి పరిచయమైతే ఎప్పటికీ మర్చిపోలేరని కాన్ఫిడెంట్‌గా చెప్పారు. ప్రేక్షకులకు- అభిమానులకు విజ్ఞప్తి చేస్తూ, --ఇది మీ ఇంట్లోని కుర్రాడు చేసిన సినిమాగా భావించి మీ ఫ్యామిలీ అంతా కలిసి ధైర్యంగా థియేటర్లకు వెళ్లండి-- అని కిరణ్ అబ్బవరం కోరారు. -చెన్నై లవ్ స్టోరీ- అనే ఈ అందమైన ప్రేమకథ ప్రతి ఒక్కరికీ కచ్చితంగా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బుక్ మై షో లేదా ఇతర యాప్‌లలో టికెట్లు బుక్ చేసుకుని థియేటర్లలో సినిమాను ఆస్వాధించాలని పిలుపునిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు. కలర్ ఫొటో, బేబి వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్ లో రూపొందిన సినిమా -చెన్నై లవ్ స్టోరీ-. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్- మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహించారు. ఈ నెల 24న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ గా రిలీజ్ కానుంది.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Cop Seen Slapping Protester Removed From Site




New Delhi: A Delhi Police officer seen in videos slapping a woman protester during the CJP's march to Parliament has been removed from the Jantar Mantar protest site. Sandeep Lamba, Additional Deputy Commissioner of Police (DCP), North East District, was seen slapping the protester on July 20, as thousands of CJP supporters gathered at Jantar Mantar for the "Chalo Sansad" march.

- Modi Vows to Punish Exam Fraud Fueling Student Anger in India -PM's Response Inadequate, Won't Leave Until Pradhan Quits: CJP -NEET Row Sparks Storm in RS; Rijiju Slams Oppn, Kharge Calls PM Remarks 'Instigative' - Sixteen Delhi Metro stations, including Rajiv Chowk, Central Secretariat, Mandi House, ITO and Khan Market, were closed on Thursday morning till further instructions due to security reasons, the Delhi Metro Rail Corporation (DMRC) said.

## Congress Hits Back At PM's Fast-Track Court Plan For Paper Leak Case



New Delhi: Amid the ongoing protests in the Nation's capital, Prime Minister Narendra Modi on Thursday announced that the Centre will set up fast-track courts to ensure the speedy trial and stringent punishment of those involved in paper leak cases. In a post shared on X, PM Modi wrote, "Nothing is more important than the welfare and future of our youth! We have decided to set up fast-track courts to ensure swift and stringent punishment for those involved in paper leaks. Have directed the concerned authorities and officials to take all necessary steps in this regard. This continues our series of steps for safeguarding the interests of students. Those who try to harm the future of our youth will not be spared." This announcement comes amid widespread student protests across India demanding accountability for the NEET paper leaks and the resignation of the Union Minister of Education, Dharmendra Pradhan. The Congress claimed that the PM was "rattled" and alleged that he had harmed the future of the youth the most. Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi hit back at the plan and alleged that Modi had allowed and encouraged the total capture and destruction of India's education system, and protected every person responsible for it. "The students' demands are clear: 1. Sack Dharmendra Pradhan. 2. Apologise to the students. 3. Take action against those who assaulted them," the former Congress chief said.

## Know What's on the Lok Sabha Agenda



New Delhi: The Lok Sabha is set to witness a significant legislative debate today as the government moves the Supreme Court (Number of Judges) Amendment Bill, 2026, for consideration and passing. Union Minister Arjun Ram Meghwal is scheduled to move the Bill, which seeks to further amend the Supreme Court (Number of Judges) Act of 1956.This legislative move will be accompanied by a statutory resolution moved by opposition members Sougata Ray, NK Premachandran, and Adv. Dean Kuriakose, who seek to express the House's disapproval of the Supreme Court (Number of Judges) Amendment Ordinance promulgated by the President on May 16, 2026.

As per the revised list of business, both the statutory resolution and the bill are slated to be taken up together. The Public Accounts Committee (PAC) is also scheduled to present a series of critical reports today. Committee members KC Venugopal and Dharmendra Yadav will present the 48th report concerning the delay in the production of the electronically upgraded 155mm/45 Calibre Gun System 'DHANUSH'. Additional reports from the PAC will cover the management of defence offsets and a significant loss of over 62 crore rupees incurred due to the replacement of defective ammunition supplied to the Army by the Ordnance Factory in Badmal.

The committee will also highlight issues regarding non-compliance in the timely submission of Action Taken Notes on audit paragraphs. In other parliamentary proceedings, the Standing Committee on Finance, led by Bhartruhari Mahtab and Jayanta Kumar Roy, will present its 36th report on the 'Securities Markets Code, 2025'.Simultaneously, the Standing Committee on Consumer Affairs, Food and Public Distribution is expected to table reports focusing on the regulation of packaged commodities, with a specific emphasis on sugar content in baby products, as well as the modernisation of the Public Distribution System through technical database strengthening.

Later in the day, the House will conduct its regular Question Hour and take up matters under Rule 377.Union Minister Ajay Tamta is scheduled to lay papers on the table for the Ministry of Road Transport and Highways. Furthermore, the Secretary-General will report a message from the Rajya Sabha regarding the Joint Committee on the Constitution (One Hundred and Twenty-ninth Amendment) Bill, 2024, and the Union Territories Laws (Amendment) Bill, 2024. Deputy Leader of the Opposition Gaurav Gogoi is also expected to move a motion regarding the 17th Report of the Business Advisory Committee.

## Death Toll in Sikkim NHPC Tunnel Collapse Rises to 22



The bodies of 22 workers have been retrieved from the NHPC hydropower project tunnel under construction in Sikkim's Namchi district, officials said on Thursday.Twenty-five workers were inside the under-construction NHPC Teesta Stage VI Hydropower Project tunnel, which collapsed following an explosion suspected to have been caused by methane gas shortly after 1 pm on Monday. Rescue operations remain in progress, with specialised teams working in close coordination to locate and recover the remaining labourers, a state government official said. "The Sikkim government, district administration, and all concerned agencies continue to closely monitor the situation, while extending every possible support to the rescue teams and the affected families," he said. "Out of the 25 trapped inside the tunnel, 20 are confirmed dead," Namchi SP Sonam D Bhutia had said on Tuesday. Eight bodies have been identified till Wednesday. Of them, four are from Jalpaiguri district of West Bengal while one each from Punjab, Uttarakhand, Assam and Sikkim.

At least four workers from Jharkhand's Khunti, Hazaribag and West Singhbhum districts were engaged there, another official said. The NHPC on Wednesday announced an ex gratia of Rs 5 lakh for the next of kin of each person who died in the accident. Sikkim Chief Minister Prem Singh Tamang on Tuesday announced Rs 4 lakh ex gratia for the next of kin of each of those workers who died in the accident, and Rs 50,000 for every injured person. Prime Minister Narendra Modi also announced an ex gratia of Rs 2 lakh for each of the next of kin of the deceased, and Rs 50,000 each to the injured persons. According to an NHPC statement, a sudden burst of suspected methane gas trapped/embedded inside the rocks led to the explosion, generating dense fumes and toxic gases in the tunnel.



## President Murmu Unveils Gandhi Bust During North Macedonia Visit

Skopje: President Droupadi Murmu on Wednesday unveiled a bust of Mahatma Gandhi at a museum here, and said it will stand as a lasting symbol of friendship between India and North Macedonia, besides the common commitment of both countries to peace, tolerance and humanity. Mahatma Gandhi belonged to India, but his message belongs to all humanity, Murmu said. His life demonstrated that truth and non-violence are not signs of weakness, but powerful instruments for securing justice, dignity and freedom, she said. "At a time when the world faces conflict, intolerance and division, Gandhiji's faith in dialogue, compassion and peaceful coexistence remains profoundly relevant," the President said. Murmu and President Gordana Siljanovska-Davkova of North Macedonia unveiled the bust of Mahatma Gandhi at the Skopje Museum, the Rashtrapati Bhavan said in a post on X. "The President expressed confidence that the bust will stand as a lasting symbol of friendship between India and North Macedonia and of the common commitment of both countries to peace, tolerance and humanity, it said. I am confident that our cultural and people-to-people ties will continue to deepen in the years ahead," Murmu said. The President said that visitors to this Museum, particularly young people, will pause before this bust and reflect on Gandhiji's message. "May it inspire them to reject hatred, resolve differences peacefully and serve society with courage and empathy," she said. The President hoped that "this moment strengthen the bonds of understanding and cooperation among our peoples and keep alive the ideals that Mahatma Gandhi cherished".

# చిన్నారుల భద్రతపై ప్రత్యేక చైతన్య కార్యక్రమం



పెద్దాపురం, జూలై 23, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం సిఐ వైఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్కా హై స్కూల్ లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం గురువారం నిర్వహించారు. మహిళలు, చిన్నారుల భద్రత, శక్తి యాప్ డౌన్లోడ్ గురించి, సైబర్ నేరాలు , మోసాలు, నివారణ, డ్రగ్స్ వద్దు బ్రో, ఈగల్ క్లబ్, లవ్ ట్రాప్స్, యాంటీ ర్యాగింగ్ , సామాజిక బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై నేరాల నివారణ, మహిళా చట్టాలు, బాల్య వివాహాల దుష్పరిణామాలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, సైబర్ మోసాల, నేరాల నుంచి రక్షణ, రోడ్డు భద్రతా నియమాలు, శక్తి యాప్ వినియోగం, లవ్ ట్రాప్స్ పట్ల విద్యార్థినీ లు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడకూడదని అదే విధంగా కాలేజీకి వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఎటువంటి ఇబ్బంది ఉన్న వెంటనే 100 లేదా 112 లేదా శక్తి యాప్ లేదా సిఐ నెంబర్ 9440904844 కు తెలియజేయాలని వివరించారు. శక్తి టీమ్ సేవలు వినియోగించు కోవాలని తదితర అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని, అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ, సమాజంలో సురక్షిత వాతావరణం ఏర్పడేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఇంటినేరాలు, బ్యాగ్ లిఫ్టింగ్, బైక్ దొంగతనాలు జరగకుండా, సమాజం లో జరుగుతున్న వివిధ రకాల మోసాలకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వారికి తెలిపి వారి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి కూడా తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ధాడి అరుణ రామ నాగేంద్రన్, ప్రిన్సిపాల్ జోస్నా, సిబ్బంది సూర్య రామ చంద్ర రావు, కె కృష్ణకుమారి ,పి వాసవి , కె.చంద్ర మౌళి పాల్గొన్నారు.

# వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్




ఆత్రేయపురం (జిఎస్ బి వార్త) : వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి, కొత్తపేట ఆర్డిఓ సత్యనారాయణ వాడపల్లి దేవస్థానం ఈవో చక్రధర్రావు శ్రీవత్స సీఈఓ బమ్మిడిపాటి కిరణ్ తో కలిసి ఆలయాల సమగ్ర అభివృద్ధి, మాడ వీధిలో విస్తరణ భూముల పరిరక్షణ మౌలిక వసతులు కల్పన వంటి పురోగతి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి మూడు దశలలో జరగాలని, మొదట దశలో లీగల్ అడ్మినిస్ట్రేషన్ రెండవ దశలో ఆలయ భౌతిక మార్పులు మరియు రవాణా సౌకర్యాలు మూడవ దశలో పుష్కరాల ఏర్పాట్లపై నిర్వహణ, రాబోయే 20 సంవత్సరాల ఆలయ అభివృద్ధి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక వంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలియజేశారు. దేవస్థానం ఆలయ అభివృద్ధి లో భాగంగా నలభై అడుగుల మాడవీధుల విస్తరణ, భక్తుల సౌఖ్యరార్ధం క్యూ లైన్లు ఏర్పాటు, పార్కింగ్, డార్మెంటల్, వకుళమాత అన్నసంతర్పణ భవనం, వాడపల్లి దేవస్థానం ఆలయ ప్రధాన ప్రవేశ , నిష్క్రమణ మార్గాలు వంటి అంశాలు ప్రత్యేక ప్రణాళికలతో అధికారులు ప్రతిసారి రెండు మూడు సార్లు మీటింగ్ ఆలయ అభివృద్ధిపై ఏర్పాట్లు చేసుకోవాలని, త్వరితగతిన పనుల్లో జాప్యం లేకుండా అధికారులు సత్వరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని ఎండోమెంట్ రెవిన్యూ మున్సిపల్ పోలీస్ శాఖలు సంయుక్తంగా పనిచేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. అంతేకాకుండా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని మెరుగుపరచడంతోపాటు చారిత్రక ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ ప్రణాళికల ద్వారా రాబోయే రెండు రోజుల్లో ఆలయ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్ ఆత్రేయపురం తాసిల్దార్ ఆర్ మూర్తి రెవెన్యూ సిబ్బంది వాడపల్లి దేవస్థానం ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వారాహిమాతకు రూ 3.50 లక్షల వెండి వస్తువులు సమర్పణ

పెదపూడి(జి ఎస్ బి వార్త) పెదపూడి మండలం గొల్లల మామిడాడ అయ్యప్ప స్వామి ఆలయంలో గల వారాహి అమ్మకు 1.5 కేజీల రూ 3.50 లక్షల విలువైన రోకలి,నాగలి,పాశము,అంకుశం వెండి వస్తువులను అనపర్తి గ్రామానికి చెందిన కర్రీ సాంబశివారెడ్డి సీతాదేవి దంపతులు, పందలపాక గ్రామానికి చెందిన పడాల రామారెడ్డి లక్ష్మి దంపతులు సమర్పించక ఆలయ ప్రధాన అర్చకులు త్రిపాటి పాండే శుక్ల అమ్మవారికి అలంకరించారు. సాంబశివారెడ్డి దంపతులను ఆలయ చైర్మన్ సత్తి భగవాన్ రెడ్డి సాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పోర్జరీలతో ఆర్థిక నేరలకు పాల్పడిన డ్వాక్రా " వి. ఒ. ఎ "



### చదరం వెంకటలక్ష్మి పై చర్యలేవి ... చోద్యం చూస్తూ పట్టించుకోని అధికార్లు

గోకవరం 23 జూలై జి ఎస్ బి వార్త : ఎంతో ప్రతిష్టాత్మకమైన విధి విధానాలతో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పేదరికానికి దిగువున ఉన్న పేద కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకొనేలా ఒక ప్రక్క ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ రాష్ట్రంలో "యస్. హెచ్ . జి" ల ద్వారా కోట్లాది రూపాయలను మహిళల ఖాతాల్లో జమచేసి వారియొక్క పురోగతిని దృష్టిలో పెట్టుకుని వారి ఆర్థిక, సాంఘిక, అసమానతలు తొలగించి ప్రతీ పేద మహిళా తన కుటుంబాన్ని ఆర్థికంగా తీర్చుదిద్దుకోవాలనే ప్రభుత్వ ఆలోచనను ప్రక్కన పెట్టి పోర్జరీలతో ఆర్థిక నేరలకు పాల్పడిన "వి. ఒ ఎ" చదరం వెంకటలక్ష్మి పై అధికార్లు చర్యలు తీసుకోకుండా ఆమెను వెనకేసుకుని రావడం వెనుక అనేక అనుమానాలకు తావిస్తుందని ఇలా ఆమె వలన ఎంతమందిని మానసికంగా క్రుంగిపోయేలా చేస్తున్నారని, అధికార్లు ఏమీ పట్టనట్టు ఉండటం వెనుక అంతర్యమేమిటని, ఈ ఆర్థిక నేరాల వెనుక ఉన్న కుట్రను చేధించి, దీనికి బాద్యులైన వారిని ఉద్యోగాలనుండి తొలగించి కఠినంగా శిక్షించాలని, మరలా ఇలాంటి నేరలకు పాల్పడాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు తుసుకోవాలని బాధితులు కోరుతూతున్నారు. గుమ్మల్లదొడ్డి "గవర పేట" డ్వాక్రా మహిళా సంఘాలకు న్యాయం చేయాలని, చదరం వెంకటలక్ష్మి బారినుండి కాపాడాలని, ఆమెను "వి. ఒ. ఎ " గా కొనసాగకుండా ఆమె ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని డ్వాక్రా మహిళలు కోరుతున్నారు. చర్యలు ఆమెపై తీసుకోని పక్షంలో రాష్ట్ర మంత్రిత్వ శాఖకు తెలియపరచ్చుడానికి కూడా వెనుకంజ వేయబోమని వారు డ్వాక్రా అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీశెట్టి వరలక్ష్మి (గ్రూపు ప్రెసిడెంట్), అనుపోజు సరస్వతి (సెక్రటరీ ), ఆడారి మంజు, సూరిశెట్టి నాని, అబ్బిరెడ్డి చిన్ని (గ్రామ ఉపసర్పంచ్), సూరిశెట్టి రామారావు, సూరిశెట్టి సంధ్యా, సూరిశెట్టి మహాలక్ష్మి తదితర బాధిత డ్వాక్రా గ్రూపు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ వారాహి హోమం

### ...అమ్మవారికి పుట్టకొండ గ్రామస్తుల సారి



పెదపూడి(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ బిక్కవోలు రోడ్డు నందు వెలసిన అయ్యప్ప ఆలయంలోని శ్రీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రులలో 9వ రోజు లలితా దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారు శాంతస్వరూపంలో చెరుకు గడచేతభూని ప్రకాశవంతమైన చల్లని చూపులను భక్తులపై ప్రసరించింది. గుప్త నవరాత్రులలో 9వ రోజు కావడంతో ఆలయంలో తెల్లవారుజాము నుండి విశేషమైన కైకర్యాలను నిర్వహించారు లక్ష్మీ వారాహి హోమం ఎన్ వి రామారెడ్డి దంపతులు, సత్తి సుబ్బారెడ్డి దంపతులు, శ్రీనివాస్ రెడ్డి దంపతులు, రామలక్ష్మణులు దంపతులు, మల్లిడి శ్రీనివాసరెడ్డి దంపతులు యజ్ఞ కర్తలుగా వేదపండితులు పద్మనాభాచార్యులు ఆద్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి మహిమతో పెదపూడి మండలం పుట్టకొండ గ్రామం ఏకమై ఆధ్యాత్మిక గురువు వల్లు వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో వందలాదిమంది ఆషాడ మాస సారి కార్యక్రమాన్ని మేళతాలు, మంగళ వాయిద్యాలు నడుమ మామిడాడ చేరుకొని శోభాయాత్రగా చలిమిడి పానకము, చీరలు,గాజులు, రవికలు, పిండి వంటలు రకరకాల తినుబండారాలను వివిధ అలంకారాలను అమ్మవారికి కానుకగా తీసుకువచ్చారు. పుట్టకొండ ప్రజానీకానికి మణికంఠ స్వామి ఆలయ దేవస్థానం కమిటీ మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి ఆలయం చుట్టూ ప్రదక్షిణ గావించి సారెను సంప్రదాయంగా శాస్త్రానుసారంగా అమ్మవారికి అందజేశారు. వచ్చిన భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు అందించి అన్నప్రసాదమును అందజేశారు. వేలాది మంది భక్తులకు పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గొల్లల మామిడాడ పరిసరం వారాహిమ నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్తి భగవాన్ రెడ్డి,కార్యదర్శి మండ రాజారెడ్డి, కోశాధికారి డి ఆర్ కే రెడ్డి, మోహన్ రెడ్డి,సతీష్ రెడ్డి ,ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, చిన్న గురువు, చంద్రమౌళి,సిద్ధార్థ సత్తిరెడ్డి, కర్రి రామకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూలై 24న 'మెగా పీటీఎం 4.0':

### జిల్లా వ్యాప్తంగా విస్తృత ఏర్పాట్లు - కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను ఆహ్వానించిన పి.ఆర్. జూనియర్ కళాశాల విద్యార్థులు




కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం 4.0)" కార్యక్రమానికి కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 24న జరగనున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక పి.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను గురువారం కలెక్టరేట్‌లో కళాశాల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు స్వయంగా తయారుచేసిన ఆహ్వాన పత్రికను కలెక్టర్‌కు అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులను, తల్లిదండ్రులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.వి. కృష్ణ, ఎం. వినీతతో పాటు విద్యార్థినులు నవ్య దీపిక, శ్రుతి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ..






యు కొత్తపల్లి జూలై 23(జి ఎస్ బి వార్త ) : యు కొత్తపల్లి మండలం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆత్మ పథకంలో భాగంగా గురువారం వ్యవసాయ శాఖ మండలంలోని 30 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు నానో ఫెర్టిలైజర్స్ వాడకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీతారామ శర్మ పాల్గొని వ్యవసాయంపై ఎల్ ని నో యొక్క ప్రభావాన్ని, వరి పైరులో నీటి యాజమాన్యం గురించి తెలియజేసారు తదుపరి భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా వరిలో ఎరువుల యాజమాన్య పద్ధతులను వివరించారు. పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి స్వాతి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా పంటల భీమా ప్రీమియంను చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం ద్వారా తమ పంటలకు వాతావరణ అననుకూల పరిస్థితుల నుండి రక్షణ పొందాలని తెలియజేసి రైతులకు కావలసిన అన్ని ఎరువులను ఎఫ్ ఎస్ ఎస్ అప్లికేషన్ ద్వారా పొందవలసినదిగా తెలియజేసారు. డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ మరియు కాకినాడ జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ ఎలియజర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన రైతులకు మరియు ప్రజలకు కలుగు లాభాలను వివరించి ఘనజీవామృతం మరియు ద్రవ జీవామృతం తయారు చేసుకునే విధానాలను శిక్షణకు హాజరైన రైతులందరికీ ప్రదర్శన ద్వారా తెలియపరిచారు. ఆత్మ పిఠాపురం బ్లాకు టెక్నాలజీ మేనేజర్ బాబురావు ఆత్మ పథకంలోని వివిధ కార్యక్రమములను శిక్షణకు హాజరైన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి జోగిరాజు గ్రామ వ్యవసాయ సహాయకులు మండలంలోని 30 మంది రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు . ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తాము పండించిన ఉత్పత్తులను ప్రదర్శించి శిక్షణకు వచ్చిన రైతులకు వివరించినారు.

# లిటిల్ వుడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో సిబిఎస్ఇ సౌత్ జోన్ స్కేటింగ్ పోటీలు

### మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం

### ఎమ్మెల్యేలు కొండబాబు, పంతం నానాజీ





కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పంతం నానాజీ పేర్కొన్నారు. కాకినాడ నగరంలోని స్థానిక వివేకానంద పార్క్ స్కేటింగ్ రింగ్ లో పనసపాడు లిటిల్ వుడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిబిఎస్ఇ (CBSE) సౌత్ జోన్ స్కేటింగ్ పోటీలు - 2026ను ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా జెండాలను ఆవిష్కరించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ?క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, ప్రతి నియోజకవర్గంలో స్టేడియంలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఆసియాలోనే అత్యుత్తమమైన ఈ స్కేటింగ్ రింగ్‌ను కాకినాడలో నిర్మించినట్లు గుర్తుచేశారు. జాతీయ స్థాయి పోటీలను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్న లిటిల్ వుడ్స్ స్కూల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. లిటిల్ వుడ్స్ స్కూల్ చైర్మన్ నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ రాధాలక్ష్మి మాట్లాడుతూ తమ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ పోటీల కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ల నుంచి మొత్తం 5,365 దరఖాస్తులు రాగా, సుమారు 3,000 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. క్రీడాకారులు, కోచ్‌లు, తల్లిదండ్రులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, పోటీల అబ్జర్వర్ వెంకటరమణ, పాఠశాల డైరెక్టర్ శ్రీరామ్ సుహాస్, ప్రిన్సిపాల్ ఆర్. ప్రకాష్, పలువురు కోచ్‌లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మలబార్ లో 'ఆషాఢమాస' ఆఫర్లు.



కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : మలబార్ గోల్డ్ ఢ డైమండ్స్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో తన అన్ని షోరూమ్లలో 'ఆషాఢమాస ఆఫర్లను' ప్రకటించింది. వినియోగదారులకు విస్తృత శ్రేణి ఆభరణాలపై ఆకర్షణీయమైన ఆదా అవకాశాలను అందిస్తోంది. పరిమిత ఆఫర్లలో భాగంగా బంగారం, అన్కట్ మరియు రత్నాల ఆభరణాల తరుగు ఛార్జీలపై గరిష్టంగా 30% వరకు తగ్గింపు, అలాగే డైమండ్ విలువపై గరిష్టంగా 30% వరకు తగ్గింపు పొందవచ్చునని నిర్వాహకులు తెలిపారు. అదనంగా, పాత బంగారం మార్పిడిపై 0% తగ్గింపు సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్లు 2026 జూలై 15 నుంచి ఆగస్టు 12 వరకు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలోని అన్ని మలబార్ గోల్డ్ ఢ డైమండ్స్ షోరూములలో నిబంధనలు షరతులకు లోబడి అందుబాటులో ఉంటాయన్నారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం. పి. అహమ్మద్ మాట్లాడుతూ 'ఆషాఢ శుభ లాభ్' ద్వారా నాణ్యత, పారదర్శకమైన ఆభరణాలు లభిస్తాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని వినియోగదారులందరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు.

## పొగాకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం:

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని



కాకినాడ సిటీ జూలై 23 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు (వర్జీనియా - ఖీజఎ) రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వేలం కేంద్రాల్లో గిట్టుబాటు ధరతో పాటు పారదర్శక కొనుగోళు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్ తెలిపారు.?ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పొగాకు వేలం కేంద్రాల్లో దళారీ, వ్యాపారుల సిండికేట్ వ్యవస్థను ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. రైతుల నుంచి కిలో పొగాకును రూ. 200 కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి పొగాకు రైతులను కాపాడేందుకు రాష్ట్ర మంత్రుల బృందం కేంద్ర వాణిజ్య శాఖతో చర్చలు జరిపిందని తెలిపారు. రైతులకు ప్రతి కేజీపై ఆర్థిక ఊరట లేదా సబ్సిడీ అందించే ప్రక్రియను వేగవంతం చేసినట్లు వెల్లడించారు.?అధికారులకు కఠిన ఆదేశాలు: పొగాకు బోర్డు వేలం కేంద్రాల వద్ద కొనుగోళ్ల సరళిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు అందాయని చెప్పారు. గ్రేడింగ్ పేరుతో రైతులు మోసపోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.?కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా ఉంటుందని, నాణ్యమైన పంటకు తగిన మద్దతు లభించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నందున పొగాకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పావని స్పష్టం చేశారు.

## సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు అనుమతులు



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : జిల్లాలో సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు అవసరమైన వివిధ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమల శాఖ, ఉద్యాన శాఖ, డిఆర్డిఏ, ఆర్టిఐహెచ్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన అవసరమైన వివిధ అనుమతుల ప్రక్రియను సరళతరం చేసి వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనువైన ఉత్పత్తులను గుర్తించి పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. కడియం ప్రాంతంలో లభించే బంతి, చామంతి వంటి పువ్వులను ఉపయోగించుకుని సుగంధ ద్రవ్యాల పరిశ్రమల స్థాపన పై దృష్టి పెడుతున్నామని అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్ లలో వివిధ సందర్భాలలో అలంకరణకు వినియోగించిన పూలను వ్యర్థంగా పడేస్తున్నారని, వీటి పునర్వినియోగం చేసుకునే అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పించేందుకు అరటి పీచు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు 70 మంది ఎస్ హెచ్ జి మహిళలను ఎంపిక చేసి ఆగస్టు 5వ తేదీ నుండి 3 బ్యాచ్లో మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నాట్లు డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ వి ఎస్ మూర్తి కలెక్టర్ కు వివరించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన ముడి సరుకైన అరటి కాండాలు రైతుల నుండి సేకరణ, మార్కెటింగ్ తదితర విషయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో లభిస్తున్న కొబ్బరి, కోకో, జీడిపప్పు, డైరీ సంబంధిత ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నదని, వీటికి సంబంధించిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఇంకా జిల్లాలో లభ్యమయ్యే ఉత్పత్తుల ను గుర్తించి సంబంధిత పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేలా ఇన్వెస్టర్లను చైతన్యపర్చాలన్నారు. జిల్లాలోని స్టార్ టాప్స్ లకు పెట్టుబడులు, ల్యాబ్ సహకారం ఆర్ టి ఐ హెచ్ ద్వారా అందించాలని, నూతన ఆవిష్కరణలు చేస్తున్న స్టార్టప్ లను ప్రోత్సహించి రైతులతో అనుసంధానం చేయాలని, నగరం నడిబొడ్డులో ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఉన్న ఆర్టిఐహెచ్ సెంటర్ లో నూతన ఆవిష్కరణలు చేపట్టేలా విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ టి ఐ హెచ్ ప్రతినిధిని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ రామన్ శ్రీవనిధర్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి సూర్య ప్రకాష్, ఉద్యానవన అధికారి ఎస్ మల్లికార్జున రావు, ఎల్డిఎం డి వి ప్రసాద్, పరిశ్రమలు, ఉద్యానవన, డిఆర్డిఏ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరప కాశీ వారాహి అమ్మవారి గుప్త నవరత్నాలు ఘనంగా ముగింపు



కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం కొరిపల్లి లో గుప్త నవరాత్రి వేడుకలు 9వ రోజు దండిని వారాహి అవతారంలో శ్రీ కాశి వారాహి అమ్మవారి దర్శనం ఇచ్చినట్టు ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబుతెలిపారు.గుప్త నవరాత్రి వేడుకల్లో సుమారు 2వేల మంది కాశీ వారహి అమ్మవారి మాలధారణ చేయించారు.చిక్కాల దొరబాబు, సుబ్బారావు మాట్లాడుతూ మానవ జీవితంలో మానవులందరూ తెలుసుకో,తెలియకో తప్పులు చేసిన వారే ఆ తప్పులు సరిదిద్దుకునే విధంగా అమ్మ దండించి సన్మార్గంలో నడుచుకోమని అమ్మ వల్లే నని దండిని వారాహి పూజలు చేయడంతో సంతోషం,చేసిన తప్పులు జరిగాయి. అనే దండిని అవతారం లో9వ రోజు శ్రీ కాశీ అమ్మవారి గురువారం దర్శనం ఇచ్చినట్టు తెలిపారు.ఈ 9రోజులు సుమారు 2లక్షలు మంది భక్తులు కాశీ వారహి అమ్మవారిని దర్శించి పూజలు చేసినట్టు తెలిపారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాదాలు అందించి భక్తులు కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసిన వాలంటీర్లు కు కుటుంబ సభ్యులు కు, ముఖ్యంగా భక్తులు కు అమ్మవారి కటాక్షం ఉంటుందన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు తో పాటు అమ్మవారి అలంకరణ లు తొమ్మిది రోజులు వివిధ అలంకరణ చేసిన సుబ్బన్న , మణికంఠ తదితరులు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి మాలధారణ చేసిన వారికి చీరలు పంపిణీ చేస్తున్నట్టు, శుక్రవారం యధావిధిగా కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ ఉత్సవం లో భక్తులు పాల్గొనాలని తెలిపారు. వచ్చిన ప్రతి భక్తులు కు అన్నప్రసాదం అందించి అమ్మ వారి దర్శనం చేయించాడం జరుగుతుందని చిక్కాల దొరబాబు తెలిపారు.

## రాష్ట్రంలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం 44.8 శాతానికి చేరింది

### ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం వివరణ



న్యూఢిల్లీ, జూలై 23:(జిఎస్ బి వార్త) ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఉపాధి భాగస్వామ్యం,, నైపుణ్యాభివృద్ధి, స్వయం సహాయక సంఘాల పాత్ర, మహిళల సాధికారత కోసం కేంద్రం చేపడుతున్న చర్యలపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు. దీనికి సమాధానంగా కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (గాఖీా)-2025 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (ాఖీ=) 2021-22లో 43.3 శాతం ఉండగా, 2023-24 నాటికి 44.8 శాతానికి పెరిగిందని, 2025లో కూడా అదే స్థాయిలో కొనసాగుతున్నట్లు వెల్లడించింది. అలాగే మహిళల వర్కర్ పాప్యులేషన్ రేషియో (WPR) 2021-22లో 41.8 శాతం నుంచి 2023-24లో 43.1 శాతానికి పెరిగినట్లు తెలిపింది. మహిళల ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు స్కిల్ ఇండియా మిషన్, PMKVY, JSS, NAPS, CTS, FutureSkills PRIME వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే పథకం, నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ ద్వారా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి సేవలు అందిస్తున్నట్లు తెలిపింది. అదేవిధంగా, సమాన పనికి సమాన వేతనం, ప్రసూతి ప్రయోజనాలు, కార్యాలయాల్లో మహిళల భద్రత, రాత్రి వేళల్లో కూడా తగిన భద్రతతో ఉపాధి అవకాశాలు కల్పించేలా కొత్త కార్మిక చట్టాల్లో నిబంధనలు తీసుకొచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మహిళల సాధికారత కోసం »Women-led Development దిశగా చర్యలు చేపడుతున్నామని, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు, క్రెచ్‌లు ఏర్పాటు వంటి చర్యలు కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొంది.

## రమణయ్యపేట సచివాలయం-01 నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పంతం నానాజీ



కాకినాడ,రూరల్ (జిఎస్ బి వార్త ) : కాకినాడ రూరల్ రమణయ్యపేట పంచాయతీ సచివాలయం-01 నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని కూటమి నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ సచివాలయానికి శంకుస్థాపన చేసి అర్ధాంతరంగా వదిలేసి రాష్ట్రాన్ని, అభివృద్ధిని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో అస్తవ్యస్తంగా పడివున్న ఈ సచివాలయ భవనాన్ని అభివృద్ధి చేసి, నిర్మాణ పనులను పూర్తి చేయించి నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు అలాగే కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నామని, ప్రజల క్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి మరియు లా అండ్ ఆర్డర్ కి ఆటంకం కలిగించే విధంగా ఎవరైనా ప్రయత్నిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టీడీపీ కాకినాడ రూరల్ ఇంచార్జి పిల్లి అనంతలక్ష్మిసత్యనారాయణ మూర్తి , ఎమ్మెల్సి కర్రి పద్మశ్రీ నారాయణ , మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు , కడలి ఈశ్వరి , పెంకే శ్రీనివాస బాబా , నూరుకుర్తి వెంకటేశ్వర రావు , కరెడ్ల గోవింద్ , తాటికాయల వీరబాబు (బుజ్జి) , మేక లక్ష్మణ మూర్తి , నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు , రంబాల వేంకటేశ్వర రావు , చంటి రెడ్డి , తురగ సంతోష్ , రామిశెట్టి సునీల్, తోటకూర సతీష్ , పంచాయతీ అధికారులు, జనసైనికులు, వీరమహిళలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# బొబ్బర్లంక - అంతర్వేది ఫేస్-1 తాగునీటి పథకం పనులను సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్



అమలాపురం, జూలై 23,(జిఎస్ బి వార్త) : బొబ్బర్లంక - అంతర్వేది ఫేస్-1 తాగునీటి పథకం పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో ఆర్డబ్ల్యూఎస్ (=ఔా), అమలు సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతో కలిసి సెంటర్ డెల్టా వాటర్ గ్రిడ్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన కోనసీమ సెంట్రల్ డెల్టా తాగునీటి పథకం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుమారు రూ.740 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్న ఈ తాగునీటి పథకం జిల్లాలో కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని తెలిపారు. బొబ్బర్లంక వద్ద గోదావరి నుంచి శుద్ధి చేయబడని వాటర్‌ను తీసుకుని, వసంతవాడలో ఏర్పాటు చేస్తున్న 75 ఎంఎల్‌డీ (మీణ) సామర్థ్యం గల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో శుద్ధి చేసి, అక్కడి నుంచి బొబ్బర్లంక నుంచి అంతర్వేది వరకు ఫేజ్--1 పరిధిలోని ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేసేలా పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఫేజ్--1 పరిధిలో చేపడుతున్న పైప్‌లైన్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, పంపింగ్ స్టేషన్లు, ఓవర్‌హెడ్ రిజర్వాయర్లు తదితర అనుబంధ పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ఏప్రిల్--2027 నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల అమలులో ఎదురయ్యే సాంకేతిక, భూసేకరణ, విద్యుత్ తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్, మేఘా ఇంజినీరింగ్ అధికారులు ప్రాజెక్టు పురోగతిని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన పనులను నిర్దేశిత గడువులో ఈ సమావేశంలో కొత్తపేట ఆర్ డి ఓ సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ రాజన్ ఆర్ అండ్ బి ఈ.ఈ రాము ఇరిగేషన్ ఈ. ఈ శ్రీనివాసరావు డ్రైన్స్ ఎస్. ఈ కిషోర్ మెయిల్ కంపెనీ ప్రతినిధి శ్యామ్ జిల్లా వైద్య శాఖ అధికారి దుర్గారావుసమాచార పౌర సంబందాల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో జగన్ కొత్త నాటకం...

### ఎమ్మెల్యే చినరాజప్ప విమర్శ



సామర్లకోట, జూలై 23, జి ఎస్ బి వార్త : అమరావతి రాజధాని పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జోరుగా జరుగుతుండగా ఏ పని లేకపోయినా వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్కడ రైతులను కలిసి కొత్త నాటకం మొదలు పెట్టారని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప విమర్శించారు. గురువారం సాయంత్రం సామర్లకోట పట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీరును తప్పుపట్టారు. అమరావతి నిర్మాణానికి అక్కడ రైతులు స్వచ్ఛందంగా సహకరించగా అక్కడ రైతులను కలిసి కొత్త నాటకాలు మొదలుపెట్టడంతో రైతులే వారికి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. రాజధాని నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే మంత్రుల క్వార్టర్లు, జడ్జిల క్వార్టర్లు, ఎమ్మెల్యేల క్వార్టర్లు నిర్మాణం పూర్తి చేశారన్నారు. సెక్రటేరియట్, ఐకాన్ బ్రిడ్జి వంటి పనులు కూడా చురుకుగా జరుగుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పలు ఇనిస్టిట్యూట్ లు అందుబాటులోకి వస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి పరిచేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. దానిలో భాగంగానే కాకినాడ జిల్లాలో పోర్టు అభివృద్ధి, రహదారుల నిర్మాణాలు వంటి పనులు పూర్తి చేసినట్టు చెప్పారు. అయితే అమరావతిలో రాజధాని నిర్మాణం జరగకూడదని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తూ రాజకీయం చేస్తున్నందున ప్రజలు అలాంటి తప్పుడు మాటలను నమ్మకూడదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు, అందుగుల జార్జి చక్రవర్తి, సరోజ వాసు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అందుగుల మాణికుమారి, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

## చికూరిమెల్లి రవికుమార్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

ఐ. పోలవరం జులై 24( జియస్ బి వార్త) ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజుపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు ను చికూరిమెల్లి రవికుమార్ వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తక్షణమే అరెస్టు చేయాలని ఐ పోలవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నీడి బైరవ స్వామి డిమాండ్ చేశారు ముమ్మిడివరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి దాట్ల సుబ్బరాజు అలాంటి వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని ఏదైనా సమస్య ఉంటే తెలియపరచాలని వ్యక్తిగత దూషణలు అసభ్య పదజాలంతో మాట్లాడడం మంచి పద్ధతి కాదని తక్షణమే క్షమాపణ చెప్పాలని ఐ పోలవరం ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐ పోలవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నేడి బైరవ స్వామి, కార్యదర్శి ధోనిపాటి సాగర్, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొంతు శ్రీరాములు, గ్రామ కార్యదర్శి గల్లా శీను బాబు, కొండేపూడి రాజు, నక్క రామకృష్ణ, ఉండ్రు శివరాజు, జనపల్లి కృష్ణమూర్తి, రేవు పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.